ఓం

# శ్రీ శాంతి ఆశ్రమ చరిత్ర

రచయిత్రి :

డాక్టర్ వి. లక్ష్మి M.A., Ph.D.,

Reader in Department of Telugu,

SKR College For Women, Rajahmundry

సంపాదకుడు :

శ్రీ సన్నిధానం నరసింహాశర్మ

...

ప్రకాశకులు

శ్రీ శాంతి ఆశ్రమం

తోటపల్లి.

(వయా) శంఖవరం - 533 446

తూ॥గో॥ జిల్లా.

# విషయసూచిక


1. దివ్యాశ - శ్రీ జ్ఞానేశ్వరిమాత
2. ప్రరోచన - శ్రీ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి
3. మానవ కళ్యాణ శుభాకాంక్ష - శ్రీ సన్నిధానం నరసింహాశర్మ
4. ఆనందవాణి - రచయిత్రి
5. అభినందన
6. స్వాగతం
7. శాంతి ఆశ్రమ స్థాపన, ఆశయాలు - లక్ష్యాలు
8. శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సత్రం మరికొన్ని సౌకర్య కేంద్రాలు
9. సుశీలా - వైద్యాలయం రోగ బాధిత జన సేవలు
10. గ్రంథాలయం
11. గురుకుల విద్యా సేవలు
12. వృద్ధాశ్రమం - మానవసేవ
13. అన్నపూర్ణక్షేత్రం భోజనశాల - అతిథి సేవ
14. గోరక్షణశాల - గోసేవ
15. బోధివృక్షం
16. జ్ఞానగుహ
17. శాంతి స్థూపం - జ్ఞానదీపం
18. శాంతి తోరణ ద్వారం - స్వర్గ ద్వారం
19. శాంతి సోపానాలు - ప్రార్థనా మందిరం
20. ఆధ్యాత్మికత
21. శాంతి పత్రిక
22. పీస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండిక్ స్టడీస్ శాంతి భారతీ సదన్
23. పరిశోధనా యోగసాధన సప్తాహం
24. అనేక మతాల అఖండ స్వరూపం - విశ్వమత చిహ్నం
25. శ్రీ మైత్రేయి ఆశ్రమం
26. నిర్వాణ మందిరం - సమాధి మందిరం

# దివ్యాశ

- శ్రీ జ్ఞానేశ్వరిమాత

మానవ కళ్యాణం, ప్రపంచశాంతి, సర్వమతాల సమన్వయం అనే మహోన్నత ఆశయాలతో, మహత్తర కార్యక్రమంచేబట్టే సత్సంకల్పంతో పూజ్యనీయ శ్రీ ఓంకార స్వామీజీ శ్రీ శాంతి ఆశ్రమ స్థాపన చేశారు. నాటినుండి ఎందరో మహాశయులు, వినయశీలురు, విద్యాసంపన్నులు ఆశ్రమ కార్యకలాపాలు రూపొందించారు. వాటిని అర్థవంతంగాను, సమర్థవంతంగాను నిర్వహించి సత్వర సత్ఫలితాలు సాధించేందుకు సర్వవిధాలా అంకితభావంతో సహాయ,సహకారాలు అందించారు, అందిస్తున్నారు.

ఆశ్రమ సేవల కార్యకలాపాల పరిధి ఆనాటికానాడు మరింతగా విస్తరిస్తున్న తరుణంలో - అట్టివారి నిస్వార్థ సేవలు ఎంతగానో ఆశ్రమానికి అవసరమనటంలో సందేహం లేదు. అట్టి సేవాతత్పరుల హృదయాలలో ఈ పవిత్ర బీజాలునాటి ఆ హృదయాలను మరింత పరిమళభరితంచేసి అందుకు ఉద్యుక్తపరిచేందుకు శ్రీ శాంతి ఆశ్రమ చరిత్ర ప్రచురణ దోహదం కాగలదని ఆశిద్దాం.

హరి ఓం

తప్పనిసరి అవుతుంది.

"పౌరుషం దైవసంపత్త్యా కాలేఫలతి పార్థివ" మానవ ప్రయత్నానికి కాలం కలసిరావాలి. దైవం సహకరించాలి. అపుడే శాంతి స్థాపన జరుగుతుంది.

'శాంతి' అంటే మనసును నిగ్రహించడం, ఇంద్రియాలను శబ్ద స్పర్శాది విషయాలనుండి నిరోధించి అదుపులో ఉంచుకొనడాన్ని దమము అంటారు. మనసును అదుపులో పెట్టుకోవడాన్ని శమమంటారు. శమదమాదులు లేనివారికి వేదాంత మార్గాధికారం లేదు. ఇటువంటి శాంతిని పొందడానికి తప్పనిసరిగా మానవులు ధ్యానం, మౌనం అలవరుచుకోవాలి.

'బ్రహ్మాత్మచింతా ధ్యానంస్సాత్'
బ్రహ్మాత్మ చింతనయే ధ్యానము.

ధ్యేయసక్తం మనోయస్స ధ్యేయమే నానుపశ్యతి
నాన్యం వేదార్థం జానాతి ధ్యానమేతత్ ప్రకీర్తితమ్"

ఎవరి మనసు ధ్యేయమయిన వస్తువునందు లగ్నమై ఇతర పదార్థములతో సంబంధము పొందకుండా ధ్యేయ వస్తువుతో మాత్రమే సంబంధం కల్గి ఉంటుందో దాన్ని ధ్యానమంటారు. ఒకే విషయం మనసును లగ్నం చేయడమన్నమాట.

'మౌనం సర్వార్థ సాధనమే' అనవసర ప్రసంగాలవలన అకారణ శతృత్వాలు ఏర్పడి అశాంతి కలుగుతుంది. మౌనంవలన కలహాలు కలుగకుండా శాంతి సాధనకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. శాంతి ఆశ్రమం ధ్యానానికీ, మౌనానికీ అగ్రస్థానం. విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని ప్రబోధించే సుప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రం.

శ్రీ 'శాంతి ఆశ్రమ చరిత్ర' గ్రంథం శ్రీస్వామీజీవారి యొక్క ఆశ్రమం యొక్క వివరాలను భావితరాలకు విశదపరచే కరదీపిక. సరళసుందరంగా ఎన్నో విశేషాలు ఇందు పొందుపరచబడ్డాయి. గ్రంథకర్తలకు, గ్రంథ ముద్రాపకులకూ అభినందనలు. ఆంధ్ర పాఠకులీ గ్రంథాన్ని ఆదరించి, ఆశ్రమాన్ని సందర్శించి, ధ్యానమౌనాదులు ఆచరణలోపెట్టి శాంతికాముకులై తరించగలరని ఆశిస్తాను.

ఓం శాంతిః శాంతిః శాంతిః

# ఆనందవాణి

'ఇది పవిత్ర స్థలం, రా, రమ్మని' ఆహ్వానించే పవిత్ర ఆశ్రమం శ్రీశాంతి ఆశ్రమం. ఈ ఆశ్రమ చరిత్రను నేను ఈ మాత్రంగా సేకరించి సంతరించడానికి పరోక్షంగా శ్రీ ఓంకార స్వామీజీ ఆశీర్వచన బలం, ప్రత్యక్షంగా మాతా జ్ఞానేశ్వరి అనుగ్రహబలం తప్ప మరొకటికాదు.

ఆశ్రమ గ్రంధాలు, పత్రికలు, రికార్డులు ఇచ్చి నాకు సహకరించిన ఆశ్రమాధికారులకు, ఉద్యోగులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నాకు ఈ పవిత్ర అవకాశం రావడంలో స్నేహపాత్ర వహించిన శ్రీ ఎస్. గణపతిరావు దంపతులకు నా అభివందనాలు. నా భవిష్య సత్ఫలాలకు ఈ ఆశ్రమ చరిత్ర రచన మహదాశీస్సు అవుతుందని ఆశిస్తున్నాను.

రచయిత్రి

# ఆత్మీయ స్వాగతం

రండి!

శాంతి ఆశ్రమానికి

విశ్రాంతి నివాసానికి

ప్రేమ నివాసానికి

రండి!

ఉండడానికి రండి

దర్శించడానికి రండి

ధ్యాన ప్రక్రియకు రండి

శాశ్వత శాంతి సంపాదనకు రండి

తలుపులు తెరచి వున్నాయి

రండి !

అందరి ఆవాసంగా భావించి రండి

పెద్ద, చిన్న భేదం లేదు

తోటలను చూడడానికి రండి

పువ్వులు నిండి ఉన్నాయి.

ఎత్తైన కొండలున్నాయి

కనువిందుచేస్తాయి

రండి !


తమ పాటలతో ఆకాశాన్నే నింపుతున్నాయి, అడవిపక్షులు.

ఆలకించడానికి రండి

శాంతి ఆశ్రమ ద్వారాలు స్వాగతం చెప్తున్నాయి రండి

సమీప, దూర స్నేహితులారా !

రండి!! రండి !! రండి !!!



బోధి వృక్షం క్రింద తపస్సులోనున్న 'ఓంకార స్వామి'



స్వామిని శ్రీ వినమ్రానంద సరస్వతి



నిరంతర సేవాతత్పరుడు శ్రీ చేకూరి వేంకట్రాజు

## 'ఓం'

ఇది సామాన్య అక్షరం కాదు. సృష్టి బీజాక్షర సంపుటి. సృష్టి ప్రాదుర్భావ కేంద్రం, ఈ అక్షరం. ఈ అక్షరాన్ని పలికితేనే గళం పవిత్రమవుతుంది, హృదయం పునీతమౌతుంది, రక్తప్రసరణలో ఆరోగ్యప్రద గుణాలు ఏర్పడతాయి. శరీరం చలనాత్మకమవుతుంది. గణ్య రీతిలో పుణ్యం వస్తుంది. అదిగో, ఆ పవిత్రాక్షర ప్రకృతి ఝూంకారమైన ఓంకారం శబ్దంతో పేరు గల స్వామి 'ఓంకారస్వామి'

పూజనీయులైన శ్రీ ఓంకారస్వామి 1917లో శ్రీ శాంతి ఆశ్రమాన్ని స్థాపించారు. 'సద్గుణంబులెల్ల సంఘంబులై' వచ్చి విలీనమయ్యాయా అని అనిపించేటటువంటి గొప్ప స్వామి ఆయన. దయా హృదయుడు, కరుణా సముద్రుడు, ఆపదలో వున్నవారిని ఆదుకునే అపురూప వ్యక్తి. అనాథ బాలికలకు అండగా నిలచిన అత్యంత కరుణా స్వభావుడు, ఆ మహనీయుడు. ఆంగ్ల భాషలో అనర్గళంగా గంగా ప్రవాహ సమాన ఉపన్యాసాలిచ్చిన ఉత్తమ వక్త. పెద్దయ్యాక అమెరికావంటి దేశాలకి వెళ్ళి ఉపన్యాసా లిచ్చినవారిని చూసాం కానీ, చిన్న వయస్సులోనే అమెరికావంటి పెద్ద దేశాలలో పర్యటించి ఆధ్యాత్మికోపన్యాసవాణిని నినదింపచేసి మనదేశ ఔన్నత్యాన్ని విస్తరింపజేసిన ఘనత ఆయనది. ఓంకారస్వామి అని పేరు ఉచ్చరించగానే శాంతి ఆశ్రమం గుర్తుకొస్తుంది. ఆయన ప్రశాంత శాంతి వచనాలు గుర్తుకొస్తాయి.

శ్రీస్వామీజీ తూర్పు గోదావరిజిల్లా పిఠాపురంలో 1895లో జన్మించారు. పిఠాపురం చారిత్రాత్మకమైన పట్టణం. విదేశీ యాత్రికులు సైతం పిష్టపురంగా పిఠాపురాన్ని పేర్కొన్న వైనాలున్నాయి. ఇట్టి విశిష్ట పట్టణంలో స్వామిజీ బాల్యం నుండే సద్గుణాలను అలవర్చుకున్నారు.

"తనయందు నఖిల భూతములందు నొకభంగి సమహితత్వంబున జరుగువాడు
పెద్దలఁబొడగన్న భృత్యునికైవడిఁ జేరి నమస్కృతుల్ సేయువాడు
కన్నుదోయికి నన్యకాంత లడ్డంబైన మాతృభావన సేసి మరలువాఁడు
తల్లిదండ్రులభంగి ధర్మవత్సలతను దీనులఁగావఁ జింతించువాఁడు". - పోతన

అమెరికా, ఫ్రాన్స్, హాలెండ్, జర్మనీ, జపాన్ మొదలగు దేశాలలో పర్యటించి శాంతి, ఆధ్యాత్మిక బీజాలను నాటారు. తర్వాత ఆంధ్రకు తిరిగి వచ్చారు. అప్పటికే ఎంతో జబ్బుపడిన వీరిని రాజమండ్రిలో కక్కిరాల రామారావుగారు, రత్నమ్మగారెంతో ప్రేమాభిమానాలతో తమ ఇంటికి తీసుకెళ్ళి వైద్యం చేయించారు. ఏ స్వామి వారికైనా ప్రకృతి భగవద్దర్శనం ఇచ్చేదని విశ్వసిస్తారు. ప్రకృతంటే అమ్మ స్వరూపమే. అమ్మ ఒడిలో లాలింపబడడం కంటే కావాల్సిందేముంటుంది? స్వామీజీకి ఆది నుండి ప్రశాంత నిశ్శబ్ద ఆనందకర వాతావరణమంటే ఎంతో ఇష్టం.

ఈ చరాచర జగత్తులో ఒక చీమ చిటుక్కుమన్నా అది పరమేశ్వర సంకల్పమే. ఈశ్వర భావానుగుణ ప్రవర్తనమే. అందుకనుగుణంగా ఒక సంఘటన జరిగింది.

ఒక వర్తకుడు వచ్చాడు. స్వామీజీతో 'తనకు ఊరు బయట తోట వుందని అక్కడ కుటీరం వేసుకుని ధ్యానం చేసుకోవచ్చని అలా చేసుకుని ఆ స్థలానికి పవిత్రత చేకూర్చాలని' అభ్యర్థిస్తూ కోరాడు.

సామర్లకోటకు 30 మైళ్ళ దూరంలో కొండల మధ్య చింతలూరు గ్రామం వుంది. చూస్తేనే సంతసాలూరు ఊరు 'చింతలూరు'. ప్రశాంత ప్రకృతిభరితమైన వాతావరణం మధ్య ఉన్న ఊరు అది. ఆ ప్రాంతంలో నివసించమని స్వామీజీని కోరినది ఎలుగుల లక్ష్మయ్య. ఎలుగుల లక్ష్మయ్య కోరిక వల్ల ఆ ప్రాంతానికి లక్ష విధాలుగా వెలుగులొచ్చాయి. అందుచేత చింతలూరుకు మహాత్ముడైన స్వామీజీ విచ్చేయడానికి ప్రధమకారకుడైన ఎలుగుల లక్ష్మయ్య ఆశ్రమ స్థాపనకు, ఆ ప్రాంతపు వెలుగులకు కారణమయ్యాడు. లక్షణంగా వుండండని లక్ష్మయ్య కోరితే ఆశ్రమ బాధ్యతలతో బందీలుగా వుండడం మొదట్లో స్వామికి ఇష్టం లేకపోయింది. లక్ష్మయ్య మంచి పట్టుదల కలిగిన గట్టివాడు. భగవంతుడు ఆ స్థలానికి ఉజ్జ్వల భవిష్యత్తు ప్రసాదించనుండడంవల్ల భగవంతుని ఆలోచనా నేపథ్యంతో లక్ష్మయ్య మళ్ళీ వచ్చాడు. వచ్చి మల్లికార్జునధార అనే ఒక కొండవాగు వుంది. అది కొండల పైనుంచి శివలింగంపై పడి దర్శించడానికి బాగుంటుంది. రండి, అని ఆహ్వానించాడు. స్వామి వెళ్ళి చూసి ఆ స్థలం ప్రశాంతంగా, ఆహ్లాదకరంగా ఆధ్యాత్మిక భావజల విస్తరణ కేంద్రంగా భాసించడానికి అర్హమైనదని భావించారు. ఎందుకోగానీ స్వామీజీ ఆ స్థల ప్రశాంత గాంభీర్యాన్ని దర్శించగానే క్రాంతిదర్శియైన ఆ స్వామి

వెంకటేశు చెప్పులుకుట్టే గౌరవనీయుడు. అతడు అన్నాడు, 'స్వామీ! ఈ ఆశ్రమం కొండలవరకు పెరుగుతుంది. ఎలక్ట్రిక్ దీపాలు కూడా వస్తాయి. చూడండి, బస్సులు తిరుగుతాయని' అతని వాక్కు నిక్కమైన దైవసంకల్పంగా భాసించింది. స్వచ్ఛమైన సామాన్యుడి వాక్కు కూడా దైవ ప్రేరణతోనే వస్తుంది. వెంకటేశు అన్న వాక్యాలు ఆ స్థల శుభాకాంక్షా వాక్యాలు. వెంకటేశుని గుండె ఒక జానపదుని గుండెవంటిది.

"కృత యజ్ఞశ్చ మేధావీ బుధో జానపద శ్శుచిః" అన్నారు సాక్షాత్తు వేదవ్యాసులవారు. అంటే యజ్ఞం చేసిన మేధావులు, పండితులు, జానపదులు పరిశుద్ధులైనవారని అర్థం. ఒక పరిశుద్ధ మనస్సుగల వెంకటేశుని నుండి వచ్చిన శుభాకాంక్షా సంకల్పం నిజమవడం అది కూడా స్వామీజీ కృషి విశేషమే అవడం ఆనందకరం. వెంకటేశు జోస్యం ఫలించింది. ఆశ్రమ స్థాపనకు అనువుగా వుంటుందన్న ప్రాంతానికి సమీపంలో కొన్ని ఊర్లు వున్నాయి. అవి : తోటపల్లి, వెంకటేశనగరం, వాకపల్లి, పోతులూరు గ్రామాలువంటివి.

ఒక సత్కార్య విజృంభనకు అనేక శుభసూచకాలు ఎదురు అవుతాయి. ఆశ్రమ స్థాపనకు, నిర్ణయ స్థల సమీప ప్రాంతంలోని ఒక ఉదారుడు శ్రీ వీరయ్యదొరగారు 20 ఎకరాల భూమిని దానం చేశారు. స్వామీజీ పిన్ని శ్రీమతి శేషమ్మగారు కూడా వచ్చి స్వామీజీ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. పాల్గొనడమే కాదు, వారు స్వామీజీతో కార్యక్రమాలలో భాగస్వామ్యం పొందేవారు కూడా. తరువాత అపూర్వ సోదరీమణులు కుమారి జ్ఞానేశ్వరి, కుమారి శాంతిగార్లు చిన్నప్పుడే అక్కడకు వచ్చారు. ఆ ఇద్దరు స్వామివారికి సేవలుచేస్తూ ఆశ్రమానికి సేవలుచేస్తూ ఆశ్రమ సంక్షేమ కార్యక్రమాల్లో సహాయపడుతూ జీవితాలను పునీతం చేసుకునేవారు. మౌలికంగా కార్యక్రమ నిర్వహణ స్వామివారిదైనా కార్యనిర్వహణ ధురీణత్వం ఆ ఇద్దరిదే.

స్వామివారికి ఒకరా ఇద్దరా! ఎంతోమంది సమీప, దూర ప్రాంతాల నుండి ఉత్తరాలు వ్రాస్తూ ఉంటారు. ఎన్నో సంశయాలు ఆయన తీరుస్తుంటారు. ఎవరినీ ఆయన నిర్లక్ష్యం చేయరు. అటువంటి ప్రాధాన్యంవున్న ఉత్తర, ప్రత్యుత్తరాల పని శ్రీ జ్ఞానేశ్వరి చూసేవారు. టైపు చేయడం, పోస్టు చేయడం, శాంతి, పీస్ పత్రికలకు ప్రూఫులు దిద్దటం దగ్గర నుంచి అన్ని పనులు ఆమె చేసేవారు. అటువంటి సంస్థ కార్యభారాన్ని ఆమె వహించేవారు. అనంతరానంతర కాలాల్లో స్వామీజీ శాశ్వత

చెప్పుకునేవారు. స్వామీజీకి ఎప్పుడూ సేవా దృష్టేతప్ప ప్రశంసలను వినే దృష్టి వుండేదికాదు. ఆయనకు గల మానవకారుణ్య దృష్టివలన, సేవా జీవనం వలన, మానవ ప్రేమవలన ధనమిస్తే కూడ అవని పనులను ధనం లేకుండానే ప్రజలే చేసేవారు. ఆశ్రమ భవన నిర్మాణాల్లో, నూతుల త్రవ్వకంలో, ప్రవేశ ద్వార నిర్మాణంలో ఇలా ఇలా ఒకటేమిటి సవాలక్ష పనులు జనరక్షణా ఛత్రం క్రింద ప్రజలే చేసేవారు. ప్రాపంచిక చింతనలు ఎక్కువ అయ్యేటప్పటికి స్వామీజీ వాని బంధ విముక్తి గురించి తానుగా యోచించేవారు. స్వామీజీ మరల హిమాలయాలకు మరలి వెళ్ళారు.

హిమాలయాల అందమే అందం. ప్రకృతి సౌందర్యానికి ఈ సర్వ విశ్వంలోను దాఖలాలు ఆ హిమాలయాలు. ఉన్నత హిమాలయాల పర్వతాగ్ర భాగాల నుండి దిగువ ప్రవహించే భాగీరథీ నదిని అంత ఎత్తు నుండి దిగువనకు చూస్తుంటే ఒక మహదనుభూతి! ఒక అనిర్వచనీయ శాశ్వతానందదాయక సుస్థితి కలిగేది. అటు దిగువ గంగానది, పైన వినీల సుందరాకాశం, ఇటు అటు తెలతెల్లని మంచుకొండల అందచందాలు, వానినన్నిటిని దర్శిస్తుంటే స్వామీజీకి భగవద్దర్శనం అయినట్లే, మూలపుటమ్మ కరుణించినట్లే; లౌకిక అంశాలను శోక, మోహ, విషాద, సంకుచిత భావ సంఘర్షణల ఘట్టాలను దూరం చేసుకోవటానికి అనువైన శాంతి సుస్థితికి స్వామీజీ వివశులైపోయేవారు. ఆ హిమాలయ సందర్శన సందర్భంలో స్వామి తన మిత్రులు నారాయణ స్వామిని కలిసారు. అక్కడ స్వర్గాశ్రమాన్ని చూసారు. అటువంటి గురుకుల ఆశ్రమాన్ని తాను ఏర్పాటు చేయాలని సంకల్పించారు. చెక్కుచెదరని సంకల్ప బలంతో మళ్ళీ శాంతి ఆశ్రమానికి తిరిగి వచ్చారు.

కొందరయితే మంచి పనులను ఆరంభించనే ఆరంభించరు. కొందరు ఆరంభించి మధ్యలో వదిలేస్తారు. కొందరు గట్టి పట్టుదలతో పట్టిన కార్యక్రమాన్ని ఎట్టి ఒడిదుడుకులు ఎదురైనప్పటికి సాధించి తీరుతారు, వారు ఉత్తములు. స్వామీజీ ఉత్తమోత్తములు. శాంతి ఆశ్రమానికి స్వామీజీ వచ్చేటప్పుడు హిమాలయ ప్రాంత స్వర్గాశ్రమం నుండి నలుగురు విద్యార్థులను తనతో కూడా తీసుకొచ్చారు. ఒక ఉపాధ్యాయుని దుష్టమైన నడవడికవల్ల పిల్లలు భ్రష్టుపట్టిపోతారని వారిని మళ్ళీ పూర్వం వుండే ఆశ్రమానికి పంపేసారు. అడవిలా వున్న ఆశ్రమం తన రూపురేఖలను మెల్లమెల్లగా మార్చుకుంటూ వచ్చింది. ప్రార్థన, ధ్యానాది ప్రశాంత కార్యక్రమాలకు

మానవుడు సహజంగా చపలచిత్తుడు. అతని చిత్తం మొత్తం మంచి మార్గంలో నడవాలంటే గురూపదేశాలు, పదేపదే సూక్తులు వినిపించడమో, కన్పించడమో జరుగుతుండడం కూడ అవసరం. అందువలనే శ్రీ శాంతి ఆశ్రమంలో పొగత్రాగడం, మాంసాహార భోజనం స్వీకరించడం, మద్యపానం చేయడం, అల్లర్లు చేయడం వంటివి ఆశ్రమంలో చేయరాదని సూక్తులు. ఆశ్రమంలో భోజనానికి రావడం బెల్ కొట్టినపుడే జరగాలి. రాత్రి 6 గంటల తర్వాత బయటకు వెళ్ళరాదు. రాత్రి 7 గం॥ ముగించబడిన ఆశ్రమ విధులు తిరిగి ఉ॥ 6 గం॥ ప్రారంభమవుతాయి. ఆశ్రమ దర్శనానికి వచ్చేవారుగాని, గ్రంథాలయ గ్రంథాలను చదవడానికి వచ్చేవారుగాని పువ్వులు, పళ్ళు, కోసేవారుగానీ శాంతి ఆశ్రమ నియమనిబంధనలను క్రమశిక్షణగా అనుసరించాలి. స్వాముల సందర్శనానికి ఎప్పుడుపడితే అప్పుడు రారాదు. ఎవరైనా అనారోగ్యానికి పాలుపడితే వారు జాప్యం చేయకుండా వైద్యులను కలిసితీరాలి.

శాంతి ఆశ్రమం అంటే శాంతి ప్రదాయిక కార్యక్రమాల నిర్వహణార్థం చెక్కుచెదరకుండా నిలిచే సుదృఢ లక్ష్యాలు గలిగిన ఆశ్రమం. ప్రతీ ఆదివారం శాంతి సభలు నిర్వహించి చక్కని సందేశంతో కూడిన ఉపన్యాసాలిచ్చేవారు. ఈ సభలకు పరిసర ప్రాంత ప్రజలు వచ్చేవారు. వారికి బస్సు సౌకర్యం కూడా ఏర్పరచారు. శాంతి ఆశ్రమం భక్తులు, శ్రేయోభిలాషులు బస్సు రూటు ఏర్పడ్డానికి ప్రత్యేక కారకులుగా నిలిచారు. ఆశ్రమంలో గురుకులం, పోస్టాఫీసు, వైద్యాలయం, గ్రంథాలయం వంటివి ఏర్పాటు చేశారు. తెలుగులో 'శాంతి' అనే మాసపత్రిక - ఆంగ్లంలో 'పీస్' అనే మాసపత్రిక రావడానికి కారణం అయింది. ఈ మహాయజ్ఞానికి ఎందరో మహానుభావులు సహాయసహకారా లందించారు. శేషమ్మగారు, సోదరి సుశీలాదేవి, తమ జీవితాల్ని ఆశ్రమ సేవకే వినియోగించారు.

## సుశీల ఆసుపత్రి - రోగ బాధిత జన సేవలు

'మానవ సేవే మాధవ సేవ' ఈ వాక్యాన్ని ఆచరణలో పెట్టి క్రియాత్మకంగా చూపించిన ఆశ్రమాలలో శాంతి ఆశ్రమం ఒకటి.

"అష్టాదశ పురాణానాం సారంసారం సముద్ధృతం
పరోపకారః పుణ్యాయ - పాపాయ పరపీడనం"

అంటే పద్ధెనిమిది పురాణాల సారాన్ని పిండగా, పిండగా తేలిన సారమేమిటంటే, ఇతరులకు ఉపకారం చేయడం పుణ్యమనీ, ఇతరులకి అపకారం చేయడం పాపమని. ఆశ్రమ కార్యకలాపాలలో ఏవైనా ఇతరులకి ఉపకారం చేసేవే వున్నాయిగానీ అపకారం చేసేవి లేవు. ఆ ప్రశ్నే ఉత్పన్నం కాదు. శాంతి ఆశ్రమం ఆరోగ్య ప్రశాంతితో నిఖిల మానవాళి జీవితాలు వెళ్ళబుచ్చాలని శుభాకాంక్షించే ఆశ్రమం. అందుచేతనే ఆసుపత్రి ద్వారా వైద్య సేవలందించాలని ఎన్ని యేళ్ళ నుండో సత్సంకల్పం వుంది. ఆరోజుల్లో శ్రీ శాంతి ఆశ్రమం పరిసర ప్రాంతాల ప్రజలు చాలా వెనుకబడి వుండేవారు. అపరిశుభ్రతవలన కొందరు, అజ్ఞానం వలన కొందరు, అనారోగ్యంవలన కొందరు బాధపడేవారు. అదిగో అటువంటి వారికందరికి వైద్యసేవలు సముచితంగా అందించాలనే మంచి తపనతో సదుద్దేశ్యంతో స్వామీజీ సుశీలాసుపత్రిని స్థాపించారు. భవన నిర్మాణం కూడా గావించారు.

సుశీలాసుపత్రి భవనం శాంతి ఆశ్రమ సింహ ద్వారానికి చేరకముందే రోడ్డుకి దక్షిణాన కనిపిస్తుంది. రెండువైపులా స్త్రీ, పురుషులకి చెందిన వార్డులతో నవీన పద్ధతులలో భవనం నిర్మింపబడింది. 1958 మార్చిలో తూర్పు గోదావరి జిల్లా బోర్డు రు. 14,000/ సొమ్మును ఆసుపత్రి నిర్మాణానికి కానుకగా ఇచ్చింది. తదుపరి సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డువారు మొబైల్ మెడికల్ యూనిట్‌కై రు. 15,000/- ఇచ్చారు. ఆ ధనంతో ఇంజన్ కొని మిగతా బాడీ కొనడానికి విరాళాలు సేకరించి మొత్తంపై యూనిట్ తయారుచేశారు. ఆశ్రమం రు. 3,500/- ఈ సొమ్ముకి కలిపింది. చివరకు 1959 అక్టోబర్‌లో నిర్మాణం ప్రారంభమయ్యింది. ఈ సుశీలాసుపత్రి భవన నిర్మాణానికి అప్పటి పంచాయితీ సమితి సహాయం చేసింది.

ఈ మొబైల్ వేన్ గ్రామంలో ప్రవేశించగానే ఆశ్రమ పిల్లలు మంచి ప్రార్థనా

ఆమెకు నచ్చింది. ఆమె సేవానుగుణ ప్రవర్తన ఆయనకు నచ్చింది. భూత దయ, పరోపకార పారీణత, వినయ సుగుణ గుణాలు సర్వసమాన ప్రియత్వం వెల్లివిరిసిన ప్రేమ కళ్ళల్లో జాలి, ఇటువంటి మానవీయ గుణాలు సిస్టర్ సుశీలకు వెన్నతో పెట్టిన గుణాలు. ఈ సుగుణాల సమ్మేళనంవల్లే ఆమె ఆ గుణాలు మూర్తీభవించిన స్వామీజీకి సన్నిహిత శిష్యురాలై తన నర్సు శిక్షణకు సార్థక్యాన్ని తెచ్చుకుంది.

ఆశ్రమానికి ఆమె ఒక ప్రకాశాన్ని తెచ్చే ధృవతారయై వెలుగొందింది. చిన్న, పెద్ద, పేద, ధనిక స్వపర భేదాలు లేక, ఆమె సర్వజన సమానత్వంతో సేవలందించి బాధితులను సైతం ఆనందింపచేసేది. అసలు శాంతి ఆశ్రమంలోని ఆ వైద్యాలయానికి సుశీలాసుపత్రి అని నామకరణం చేయడానికి ఆమె సేవలే కారణం అంటే ఆవంతైనా అతిశయోక్తి లేదు.

దివిలి గ్రామస్థులు శ్రీ బందెల సత్యనారాయణ (రిటైర్డు డాక్టరు) గారు కొంత స్థలాన్ని ఇచ్చారు. అందులో శ్రీ రాజా ఎనుముల బెన్నయ్యదొరగారు 1959లో మూగజంతు వైద్యాలయం స్థాపించారు. చుట్టుప్రక్కల గ్రామాలవారి పశువుల సౌకర్యార్థం, ఆశ్రమ పశువుల రక్షణ నిమిత్తం దీన్ని ఏర్పాటుచేశారు. ఈ బిల్డింగు క్రాంతి పథకం ద్వారా అప్పటి కార్యదర్శి కీ॥శే॥ శ్రీ సి.హెచ్.వి. రాజుగారి ఆధ్వర్యంలో పూర్తి చేశారు. గవర్నమెంట్ కొంత గ్రాంటు ఇచ్చింది. డాక్టరుకు, స్టాఫ్‌కు, క్వార్టర్స్ కూడా నిర్మించారు. ఇది ఆశ్రమ ముఖ ద్వారం ఎదురుగా వుంది. కాకినాడ నుండి డాక్టరు గారు బెండపూడి నుండి బి.డి.ఓ. కాంపౌండర్లు మందులు వగైరాలుతోవచ్చి ప్రారంభించారు. 1960లో సుశీలా ఆసుపత్రి ప్రక్కనే స్త్రీల వార్డు, పురుషుల వార్డులను నిర్మించారు.

శ్రీ డా॥ వెంకట్రావుగారు "శాంతి ప్రకృతి చికిత్సాలయం" ప్రారంభించారు. ప్రకృతి సంబంధ పరికరాలు, తొట్టెలు, ఎనీమాకేన్సు మొదలగునవి తెప్పించారు. అప్పట్లో శ్రీ సత్యనారాయణరాజు గారు ఈ చికిత్స చేసేవారు. 1981లో ఉచిత హోమియో వైద్య సేవా కేంద్రం కూడా స్థాపించారు. ఆ గ్రామ పరిసరాలన్నీ తిరిగి సుమారు 1565 మందికి ఉచిత వైద్య సేవ చేయించారు. మందులన్నీ హైదరాబాద్ డిషన్ కంపెనీ వారు ఉచితంగా ఆశ్రమానికి పంపేవారు. ది. 27-6-81 న ఇంగ్లీష్ మందుల షాపు కూడా తెరువబడింది. డా॥ నారాయణ, గిరిధరలాల్‌జీ,

# గ్రంథాలయం

"సిరులెల్ల క్షరము లక్షరమైన సిరిజూపు
ఆప్తోపదేష్ట గ్రంథాలయమ్ము"

- అంటే సంపదలన్నీ నశించేవే. నశించని సంపద చూపేది గ్రంథాలయం అన్నారు విద్వత్ కవి కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులుగారు.

పుస్తకాలున్న నరకంలోనైనా వుంటానుగానీ పుస్తకాలులేని స్వర్గంలో ఉండడానికి నాకు ఇష్టం కాదు అని పద్యాలు వ్రాసారు నాళం కృష్ణారావుగారు.

గ్రంధాలయం అంటే పొత్తపు 'గుడి' అన్నారు. మారేపల్లి రామచంద్ర శాస్త్రిగారు శాంతి ఆశ్రమంలో సింహద్వారానికి ఎడమవైపు గ్రంథాలయ భవనం వుంది.

ఇందులో ఎన్నో ఆధ్యాత్మిక పత్రికలు ఇంగ్లీషు, తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషలలో తెప్పించేవారు. పలువురు ప్రసిద్ధులు వ్రాసిన గ్రంధాలు, పురాణ, ఉపనిషత్, ఆధ్యాత్మిక గ్రంధాలు సేకరించి తెచ్చారు. శ్రీ వివేకానంద, రామకృష్ణ పరమహంస శ్రీరామానంద తీర్థ, పరమహంస యోగానంద వ్రాసిన గ్రంధాలు కూడా ఇందు కలవు. మొదట్లో దీనికి సరియైన బిల్డింగ్ లేదు. కాని ప్రస్తుతమున్న భవనానికి ది. 21-1-90న శ్రీశ్రీశ్రీ స్వామి చిదానందులు శంకుస్థాపన చేశారు. ది. 15-12-93న గౌ॥ శ్రీ కె. రోశయ్యగారు రాష్ట్ర అర్థికశాఖామాత్యులు ఈ భవనాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఈ గ్రంథాలయం శ్రీ రామతీర్థ యోగ శిక్షణాలయంలో ఉండేదని తెలుస్తోంది.

గ్రంధాలయం అంటేనే మూడు 'B' లు వుండాలి.

ఒకటవ B = Books

రెండవ B = Building

మూడవ B = Brain

ఈ మూడూ వుంటేనే గ్రంథాలయం. కొందరు పుస్తకాలు విరాళంగా ఇచ్చారు. కొందరు ధనసహాయం చేశారు. భవనం వుండనే వుంది. శ్రీ సనకా రామారావుగారు ఆశ్రమ కమిటీలో నుండి ఆశ్రమానికెంతో

# గురుకుల విద్యా సేవలు

స్వామీజీ కొంతకాలం హిమాలయ ప్రాంతాలలో తపస్సు చేశారు. ఆ మహీయ కాలంలో స్వర్గాశ్రమంలో ఒక ఆదర్శ ఆశ్రమాన్ని చూసారు. అది గురుకులాశ్రమం. క్రమశిక్షణతో విద్యాసేవచేస్తూ విద్యావ్యాప్తితోపాటుగా ఆధ్యాత్మిక భావవ్యాప్తికి కూడా ఆ ఆశ్రమం కృషి చేసింది. ఆ ఆశ్రమం స్వామీజీని బాగా ఆకర్షించింది. ఆ ఆదర్శ మార్గాన అదే సేవాపథంలో శాంతి ఆశ్రమంలో గురుకులాన్ని ఏర్పాటుచేసి ఎంతోమంది బాలబాలికలకు విద్య, వైద్య సదుపాయాలు కల్గచేసింది.

విద్య అంటే మానవ వికాసం. విశ్వజనీన భావాలు వ్యాప్తికావడానికి వుపయోగించేదే సరైన విద్య. 'వివేక సూర్యోదయం' అనే గ్రంథంలో "ప్రతి మానవునియందును దైవత్వం స్వతః సిద్ధంగానే కలదు. తత్ప్రకటనమే విద్య"" అన్నారు. దైవత్వ భావాలు విద్యార్థులలో, ప్రజలలో అంకురించడానికి గురుకుల విద్యాలయం ఎంతగానో తోడ్పడింది. విద్యాలయాలనేవి మన సంస్కృతిని, భారతీయ ఆధ్యాత్మిక పుటాత్మనీ ప్రతిబింబించాలి.

ఇతర క్షోణిని లక్ష లిచ్చినను గాని పుట్ట నీ భారత
క్షితిపై వేద పురాణ శాస్త్ర కృతి రాశిస్థాన మీ మంగళ
క్షితిపై గర్భదరిద్రునింటనైనన్ క్షేమంబుగా పుట్టి సు
వ్రతినై సాగెదనన్న భావమది దివ్యజ్జీవ సంస్కారమౌ

-మహాకవి మధునాపంతుల

వేదపురాణ శాస్త్ర కావ్యాల రాశులు ప్రాదుర్భవించడానికి కారణమైన భారతదేశంలో మళ్ళీమళ్ళీ పుట్టాలని ఈ దేశంలో ఈ సంస్కృతీ, సంపదననుభవిస్తూ సంపదలు లేని ఇంట్లో పుట్టినప్పటికి మంచిగా జీవించాలనే భావనే సంస్కార చిహ్నం అని ఈ పద్య మూల భావం. అదిగో అటువంటి సంస్కృతిని ఉద్దీపింప చేయడానికి శాంతి ఆశ్రమంలో గురుకుల విద్యాలయం స్థాపించబడింది.


ఎంతోమంది పేద బాలబాలికలను చుట్టుప్రక్కల గ్రామాల నుండి తీసుకుని వచ్చేవారు. వారికి ఉచిత భోజన వసతి, వస్త్రాలు, వైద్య సౌకర్యాలు కల్పించారు.

బెన్మయ్యదొరగారి అధ్యక్షతలో పేరెంట్సు అసోసియేషన్ స్థాపించబడింది. పిల్లల ఆరోగ్య విద్యాదులను గురించిన శ్రద్ధను తల్లిదండ్రులకు కల్గించుటకై ఈ సంస్థ ఏర్పడింది. ఈ నూతన భవనాన్ని ఆశ్రమ మేనేజరు శ్రీ రాజాజీ చాలా వ్యయ ప్రయాసలతో రేయింబవళ్ళు కృషి చేసి నిర్మించిరి. దీనికై చాలామంది విరాళాలు ఇచ్చారు. బాలబాలికల దినచర్య క్రమబద్ధంగా వుండేది. ఉదయం గం. 4-30 గం॥లకు లేవటం, కొంతసేపు చదువు, 5 గం॥ హరేరామపాట, ప్రార్థన, 15 ని॥లు వ్యాయామం,ఆసనాలు వేయటం, సంగీతం పాడడం, ఆశ్రమ పరిసరాలు శుభ్రం చేయడం, స్నానం, పిదప ధ్యానగుహకి వెళ్ళి అక్కడ ధ్యానం, పాలుతోడుపెట్టిన అన్నం తిని శాంతి విద్యాలయానికి వెళ్ళి చదువు, సంగీతం, నూలు వడుకటం, విశ్రాంతి, హిందీ, ఇంగ్లీషు, తెలుగు చదవడం, ఫలాహారం, తోటపని, భజన, భోజనం, చదువు దినచర్య వ్రాయటం, పడుకోవటం ఇలా సాగేది.

ప్రతీ అదివారం ఉదయం 10 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు స్వామివారి ఉపన్యాసాలతో సత్సంగ కార్యక్రమాలు జరిగేవి. పిఠాపురం, తుని ప్రాంతాల నుండి భక్తులు వచ్చి వినేవారు. స్వామీజీ అంగ్లంలో ఉపన్యసించినపుడు శ్రీ సనకా రామారావుగారు శ్రీస్వామి నిర్వాణానందజీ అపుడపుడు శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు తెలుగులోకి అనువదించేవారు. స్వామీజీ కాలంలో 1వ తరగతి నుంచే 7వ తరగతి వరకు బాలబాలికలకు హాస్టల్ వసతి వుండేది.

ది. 1971లో తుని వైశ్య భక్తులగు శ్రీ దాసరి బుల్లి వెంకట్రాజుగారు పిల్లలకు అదనంగా ఒక కుటీరం నిర్మించుటకై పునాదిరాయి వేసి 1972లో పూర్తి చేశారు. 1972లో 7వ తరగతి పెట్టారు. అప్పటి పిల్లల సంఖ్య 100 మంది. పరీక్షలలో నూరు శాతం ఫలితాలు సాధించారు. 8వ తరగతి కూడా ప్రారంభించారు. 1983లో హైస్కూలుగా మార్చివేసారు. భగవాన్ సత్యసాయిబాబా వారి భక్తులు శ్రీ డి.యస్. శాస్త్రిగారి రు. 1,25,000/-ల భూరి విరాళంతో ఆశ్రమ గురుకుల పిల్లలకు ప్రత్యేక వస్త్ర నిధి ఏర్పాటుచేసారు.


1999లో శ్రీ చిదానందస్వామివారు శాంతి గురుకుల బాలుర వసతి గృహ భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు. దీనికై శ్రీ రతన్‌లాల్ గుప్తా హైదరాబాద్‌వారు మరియు వారి కుటుంబ సభ్యులు రు. 13,00,000/-లు



తోటపల్లి ఆశ్రమ హై స్కూల్



ఓంకార్, లయన్స్ మూగ, బధిర పాఠశాల



శ్రీ మర్రి చెన్నారెడ్డితో స్వామీజీ



కైలాసగిరి విశ్వశాంతి కేంద్రం

# వృద్ధాశ్రమం - మానవసేవ

నేటి బాలలే రేపటి పౌరులు నేటి విద్యార్థులే రేపటి పౌరులు - ఇటువంటివి మన చెవుల పడుతుంటాయి. నిజానికి నేటి యువకులే రేపటి వృద్ధులన్నా తప్పు లేదు. రేపటి అంటే భవిష్యత్ కాలపు వారన్నమాట. వృద్ధాప్యం అనేది కాలాన్ని అనుసరించి వచ్చే అంశం. అది ఆదరణ అనేది కోరుకునే కాలం. వృద్ధాప్యాన్ని గౌరవించాలి, ఆదరించాలి, ప్రేమించాలి. మానవీయమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని ఏ కాలంలోనైనా, ఏ దేశంలోనైనా, ఏ జాతిలోనైనా వృద్ధులను గౌరవించడం మన సంస్కృతికి ఒక దాఖలా వంటిది. పిల్లల్ని, వృద్ధుల్ని గౌరవించడం మన నాగరికతా విశేషాలుగా వుంటున్నాయి.

కేవలం చిన్న పిల్లలనే గాక, అనాథలైన పేద ప్రజలను కూడా ఆదరించాలనే సదుద్దేశంతో స్వామీజీ వృద్ధులను, అనారోగ్య పీడితులను ఆదరించేవారు. లేనివారిని చేరదీశారు. పెద్దవారైన మగవారందరిని ఈశ్వరాంశగా, ఆడవారినందరిని పార్వతి అంశంగా మనం భావిస్తాం. అటువంటివారి కోసం ఆదర్శవంతమైన ఇల్లులా ఆశ్రమంలో భవనాన్ని ప్రారంభించారు స్వామీజీ. ఈనాడు అందులో సుమారు 25 మంది వృద్ధులు ఆడ, మగ ఉన్నారు. ఆశ్రమ సభ్యులు వారినెంతో ప్రేమగా ఆదరిస్తున్నారు. కొందరు స్త్రీలు ఆశ్రమ సేవలు చేస్తున్నారు. కొందరు గురుకుల విద్యార్థులకు అమ్మమ్మ, నాయనమ్మలవలె ప్రేమను పంచుతున్నారు. కొందరు ఆశ్రమంలో ఉండి, వారి హృదయాలలో శాంతిని నింపుకుని పిదప వారి పిల్లల దగ్గరికి వెళ్తున్నారు. లోకంలో యువకులుగా నున్నప్పుడు సేవచేసిన వారికి ముసలితనంలో వయసుడిగి శక్తి లేనివారిని వారి కుటుంబీకులు నిర్లక్ష్యం చేయడం జరుగుతోంది. అందరికి ఎప్పుడో ఒకప్పుడు వయసు పైబడుతుంది. కావున ముసలివారి గురించి శ్రద్ధ వహించడం మన కర్తవ్యం.

ఆశ్రమంలో ఎందరో వృద్ధులున్నారు. తునికి చెందిన సూరమ్మ ఆశ్రమం స్థాపించిన నాటి నుండి వున్న వృద్ధురాలు. ఆమెకి 80 ఏళ్ళు. ఈమెను చూసాక స్వామీజీకి వృద్ధాశ్రమం స్థాపించాలనే కోరిక కలిగింది. ఈనాడు తలపెట్టిన దానిని ఎవరో ఒకరు నిలబెడ్తారు. దేవుడేఆ వృద్ధుల రూపంలో ఏతెంచినాడేమో!

'వృద్ధుల బుద్ధులు సంచలింపవే' అనేనానుడి మాటలను వమ్ము చేస్తోంది, శాంతి ఆశ్రమంలోని ఈ వృద్ధాశ్రమం. ఇంటిలోనివారిచే నిర్లక్ష్యం చేయబడినవారు నిర్లక్ష్యం చేయబడకపోయినా ఏదో ఒక ఆధ్యాత్మిక జీవనాన్ని గడపాలనే సదుద్దేశం కలవారు సంసార జంఝాటనలతో సతమతమై ఇన్నాళ్ళు వున్నాం కదా, చివర జీవితమైనా పరమార్థంగా బ్రతుకుతామనే సదాశయం వారు ఇటువంటి వృద్ధులను ఆదరణతో సేదతీరుస్తున్న ఒక పునీత వసతి కేంద్రం ఈ శాంతి ఆశ్రమంలోని వృద్ధాశ్రమం. నిజానికి ఈ వృద్ధాశ్రమ కార్యక్రమ నిర్వహణానికి మనం ఎంత చేయూతనిస్తే అంతగానూ మాధవసేవ చేసిన మహద్భాగ్యం మనకు సమకూరుతుంది.

వృద్ధత్వం అనేది ప్రతి మనిషి జీవితంలోని ఒక తప్పనిసరి దశ. ఆ దశ ఆధ్యాత్మిక భావాల దిశగా మారడానికి పుణ్యార్జనానికి వీలు కల్పించేది ఈ శాంతి ఆశ్రమంలోని వృద్ధాశ్రమం.

సహాయం చేస్తున్నారు. శ్రీ గవరసాన సత్యనారాయణగారు శ్రీమతి గవరసాన సుభద్రగారు స్టీమ్ కుకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసారు. వీరిది గొల్లప్రోలు.

విశాలమైన డైనింగ్ హాల్ వుంది. చక్కని భవంతి నిర్మించారు. ఈ మెస్‌లోనికి వెళ్ళే ద్వారం ప్రక్క గోడమీద లోక శాంతి ప్రార్థన అంగ్లంలో, తెలుగులో వ్రాయబడింది. నియమిత సమయాలందు గంటలు కొడతారు. అపుడే అందరూ భోజనాలు చేయటానికి వస్తారు.

**శాశ్వత అన్నదాన పథకం :** 'జీవోదేవస్సనాతనః' జీవుడు దైవమనే సంగతి గ్రహించిన ప్రతివారు నిజతత్త్వాలను తెలుసుకొని ప్రేమతో సహకార భావనతో జీవించాలి. అంతా ఒక్కటే అని స్వామీజీ సందేశం. ఒకరు ప్రేమభిక్ష వల్ల ఆనందాన్ని పొందుతారు. మరొకరు కలిలోనున్న ఆకలి లోటును తీర్చుటకు అన్నదాన భిక్షవల్ల తృప్తిని పొందుతారు.

ఆశ్రమంలో అన్నదానం నిర్విఘ్నంగా జరుపుటకై ఒక పథకం రూపొందించారు. రు. 3,000/- ఆపైన విరాళాల మొత్తం 365 స్వీకరించి దానిని ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో వేసి దానిపై వచ్చే వడ్డీతో దాతల పేరున శ్రీ శాంతి ఆశ్రమంలో నిత్యం అన్నదానం జరుగుతుంది. ఆశ్రమ భక్తులు శ్రీ వై. పాపారావుగారు ఇచ్చిన విరాళంతో అన్నపూర్ణాదేవి, శ్రీ కాశీ విశ్వనాథుని జంట పాలరాతి విగ్రహాలు ది. 8-8-97న ప్రతిష్టించారు. ది. 22-8-97న "శ్రీ సాయి అన్నపూర్ణా సదన్" ప్రారంభోత్సవం జరిగింది.

అన్నం పరబ్రహ్మ స్వరూపం. ఉపనిషత్తులలో కూడా అన్న ప్రాధాన్యం ఉగ్గడింపబడింది. అన్న సూక్తమని ప్రత్యేకంగా ఒక సూక్తమే వుంది. అన్నం భౌతిక జీవనానికి ఉపయోగపడే కేవల పదార్థంగా కాక ఒక పవిత్ర శక్తి సంయుత దివ్య భూ వస్తువుగా మన భారతీయులు పరిగణించారు. ఇందుకనుగుణంగా ఏవంవిధ భావజాలంతో అన్నపూర్ణక్షేత్రం ఒక సామాజిక సేవాకేంద్రంగా పరిఢవిల్లుతోంది.

# బోధి వృక్షం

"ఎట్టా! నిన్నను నేడు నాటినవియే ఏనాటి వేనాటివీ చెట్టుల్" అన్నారు ఒక మహాకవి. విత్తనం ముందా? చెట్టు ముందా? అనేది తేల్చలేని అంశం. కానీ అవి పరస్పర సంబంధితాలు. ఇప్పుడు చూసిన చెట్లే మనకు కనబడతాయిగానీ ఎప్పటి నుంచో పరంపరగా ఆ చెట్లు అలాఅలా వెంబడి వెంబడిని ఈ సృష్టిలో వస్తున్నాయో చెప్పలేం. వృక్షాలలో బోధి వృక్షం ఒక విశిష్ట వృక్షం.

భోజనశాలకు దగ్గరలో ఎదురుగనే పెద్ద మామిడి వృక్షం వుంది. 1917లో స్వామీజీ ఇక్కడికి వచ్చినపుడు ఈ మామిడి చెట్టు క్రిందే ధ్యానం, తపస్సు చేసుకునేవారు. లక్ష్మయ్య ఈ చెట్టుకు ఉయ్యాల కట్టాడు. దానిలో రాత్రి స్వామి నిద్రించేవారు. ఎందుకంటే అప్పటికది అడవి ప్రాంతం. పురుగు, పుట్ర, జంతువులూ వుండేవి. ఇప్పటికీ ఆ చెట్టు వుంది. దాని చల్లని నీడలో చుట్టూ సిమెంట్ అరుగులు కట్టించారు. దీనికింద కూర్చొని తపస్సు చేయడంవల్ల దీనిని 'బోధి వృక్షము' అనేవారు. ఈ వృక్షం క్రింద ఎందరో భక్తులు ధ్యానం చేసుకుంటుంటారు. వీరికి వెంటనే మనశ్శాంతి లభిస్తుందని నమ్మకం.

బుద్ధుడు బోధి వృక్షం క్రింద తపస్సు చేయడంవల్ల బోధివృక్షానికే ఒక చారిత్రాత్మకత, పవిత్రత లభించింది. స్వామీజీ మామిడిచెట్టు క్రిందే కూర్చుని తపస్సుచేసినా ఆయన తపస్సుకి అది ఒక ఛత్రంపట్టి ఉపయోగపడడంవల్ల దానినే బోధి వృక్షం అని పిలవడం వాడుకయింది.

భోజనశాలకు ప్రక్కన పనివారి కుటీరాలున్నాయి. ఆశ్రమంలో నిరంతరం పనిచేస్తూ, భక్తులకు కావాల్సిన సౌకర్యాలు చూస్తుండే పనివారి కోసం కొన్ని గదులు కట్టించారు. వీరికి ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పించారు.

అన్ని మతస్థులవారు ధ్యానం చేసుకోవటానికి వీలుగా గుహల్ని కట్టించారు. వీటిలో క్రింది భాగం పది అడుగుల లోతులో, ధ్యానానికి అనుకూలంగా కొన్ని సూక్తులు కూడా వ్రాశారు. స్వామీజీ చాలా మందికి బోధన చేసేవారు. సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు, సూర్యుని ప్రార్థిస్తూ స్వామీజీ ధ్యానంలో వుండేవారు. గంభీర వ్యక్తిత్వం కలిగిన స్వామీజీ ధ్యానంలో నున్నప్పుడు జ్ఞానగుహ ప్రకాశించే స్థలంలా వెలిగేది.

ఏదైనా ఒక నిర్మాణం నవీన కాలానికి తగినట్లు వుండడం మంచిది. ధ్యాన స్థానంగా ప్రశాంత స్థానంగా అలా తయారు చేయబడిన జ్ఞానగుహ తగిన ప్రదేశంలో తగినంత స్థలంలో అవసరాలకు తగినట్లు ఏర్పాటు చేయబడింది.

విశ్వనాథాలయం నుండి పడమరవైపునున్న కాలిబాట ననుసరించి వెళ్ళగా జ్ఞాన తపోవనం వస్తుంది. ఇది కొండలవాలు ప్రదేశం. ఇచట స్వామీజీ నవీన పద్ధతిలో ధ్యానపరులకి అనువైనంత విశాలంగా చుట్టూ వేదికలతో ఈ జ్ఞానగుహను నిర్మించారు.

దానికి చేరువనే కొండవారగా పురాతన పద్ధతిలో మౌనంగా తపస్సు చేయుటకు రెండు కుటీరాలున్నాయి. ఈ తపోవనంలో ఒకవైపు బుద్ధుని ధ్యానమూర్తి రూపమైన చక్కని విగ్రహం వుంది. సాధకులు ప్రశాంతంగా ధ్యానం చేసుకోవడానికి ఎన్నో వేదికలున్నాయి. ఇచటి రెండు కుటీరాలు ధ్యానం, తపస్సు చేసుకోవడానికి నిర్మించారు. ఈ రెండు వేదాదేవి పంపిన ధనంతో నిర్మించారు.

ఈ సమయంలో స్వామీజీ రచించిన స్వీయచరిత్ర (ఆంగ్ల) సందేశ తరంగిణి, ఓంకార బోధామృతం మొదలగువానిని శ్రీ స్వామి చిదానంద ఆవిష్కరించారు. ఈ స్థూప ఆవిష్కరణకు తర్వాత - 3 నెలలుగా కురవని వర్షం కుండపోతగా కురిసింది. ఇది నిజంగా ఒక అద్భుతం. కన్నుల విందుగానే కాకుండా భక్తిభావం మనలో పురికొల్పే జ్ఞాన దీపం యిది. ఆశ్రమ వజ్రోత్సవాల జ్ఞాపక చిహ్నామిది. ఈ స్థూపంచుట్టూ అందమైన చిత్రాలు లిఖించారు. ఒక ప్రక్క భగవద్గీతాచార్య శ్రీకృష్ణుడు, అర్జునుని సంయోగ దృశ్యం, వేరొకప్రక్క శ్రీరాముని మ్రోల భక్తవరుడు హనుమచిత్రం, వేరొకవంక బోధి వృక్షం చెంత మన జ్ఞాన తపస్వి శ్రీ ఓంకార స్వామి చిత్రం. ఈ స్థూపానికి ముందు మెట్లున్నాయి. దీనికిరువంకల రెండు సింహాలు భక్తులకు స్వాగతం చెప్తాయి. ఈ స్థూపంపై ముఖ్యంగ లోకశాంతి ప్రార్థన తెలుగులో, ఆంగ్లంలో వ్రాయబడింది.

స్వామీజీ జ్ఞానసందేశం, శాంతి సందేశం అనిర్వచనీయమైన అనుభూతులు ఇచ్చేటటువంటివి. జ్ఞానదీపజ్యోతులు ఆయన అభిభాషణలో చెక్కుచెదరకుండా వెలుగుతూనే వుంటాయి.

అలాగే ఒక గృహానికి గాని, భవంతికిగాని ద్వారాలు అనేకం వున్నప్పటికి ప్రధాన ప్రవేశ ద్వారం అతి ముఖ్యమైనది అది సింహ ద్వారం. అటువంటి సింహ ద్వారం అందమైన శిల్పాలతో చెక్కబడడం శాంతి ఆశ్రమంలోని విశేషం.

## శాంతి సోపానాలు - ప్రార్థనా మందిరం

వివిధ కార్యకలాపాలకు మందిరాలు వేరువేరుగానే వుండాలి. అసలు ఇల్లు కట్టుకోవడంలోనే లోపల ఇల్లు, బయటికి గల ఇల్లు రెండూ వుండడం రివాజుగా వుండేది. ఇల్లు ఇరకటం, ఆలి మర్కటం అనేది అపభ్రంశమైన సామెత. దాని అసలు రూపం ఇల్లు ఇరుకుతనం, ఆలి మరకతం వుండాల్సినవారికి చెప్పబడింది ఈ సామెత. అంటే ఆలి మరకతంగా వుండాలని అభిలాష. ఇల్లు 'ఇరుకతం' అంటే 'Inner House, Outer House' అని రెండుగా వుండడం. ఇంతకు ఏ మందిరానికి ఆ మందిరమే వుండాలి. ఎక్కడైనా, ఎపుడైనా. అందుకే శాంతి ఆశ్రమంలో ప్రార్థనా మందిరం వేరుగా వుంది. ఆశ్రమవాసులు, భక్తులు ప్రశాంతంగా ప్రార్థన, ధ్యానాదులు చేసుకొనుటకై 1922లో ఈ మందిరం నిర్మింపబడింది. దీనిని కక్కిరాల రామారావుగారు, శ్రీమతి రత్నంగార్లు నిర్మించారు. దీనిలో కూడా విశ్వమత చిహ్నం లిఖింపబడి వుంది. ఉదయం 6 గం॥లకు ప్రార్థన, ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 'హరేరామ మంత్రం' గంటకు ఒకరి చొప్పున ఆశ్రమవాసులచే స్మరణ చేయబడుతుంది. దీనికెదురుగానే స్వామివారు ధ్యానం చేసుకునే మామిడిచెట్టు వుంది. సిమెంటు వేదికలు ధ్యానానికి వున్నాయి. ఫలకాలపై ఎన్నో సూక్తులు చెక్కబడి ఉన్నాయి. ఈ వృక్షం సుమారు 150 ఏళ్ళ నాటిది. కక్కిరాల దంపతులు నిర్మించిన ఈ భవనంలో ఈనాటికీ ఆశ్రమవాసులూ, విద్యార్థులూ, ప్రార్థన, ధ్యానాదులుచేస్తూ, అందరి శాంతికి పునాది వేస్తూనే వున్నారు.

భగవంతుడికి మనం అభ్యర్థించేదే అభ్యర్థన. అదే ప్రార్థన. మానసికంగా కోరుకునేది జ్ఞానమార్గాలు ఆలోచించి తదేక దీక్షగా ఆలోచించేదే జ్ఞానం. జ్ఞానం, శాంతికి సోపానం అవుతుంది. శాంతి ఆనందానికి మార్గాలు చూపుతుంది. ఆనందం బ్రహ్మపదార్థాన్ని అవలోకించేటట్లు చేస్తుంది.

1992లో ప్రకృతి వైద్య నిపుణులు వచ్చారు. అయుక్తాహారం దానివల్ల కలుగు శారీరక, మానసిక రుగ్మతలు గురించి ఉపన్యసించారు. శ్రీ రాపర్తి రామారావుగారు యోగసాధనా, రుగ్మతా నివారణ గురించి చెప్పారు.

## శాంతిపత్రిక

పత్రికలనేవి కాల నాళికలు. తొలితరం పత్రికలు వృత్తాంతిని నుండి ఇప్పుడు వరకు అనేకానేక పత్రికలు తెలుగులో వచ్చాయి. సాహిత్య పత్రికలు, శాస్త్ర జ్ఞాన పత్రికలు, క్రీడారంగ పత్రికలు, బాలల పత్రికలు ఇలా ఇలా ఎన్నో అనేకాంశాల పత్రికలు వచ్చాయి. రాజకీయ పత్రికలైతే సరేసరి. కాని హృదయాన్ని ఆనందింపచేసి విశ్వజనులను సమైక్య పరిచే సౌభ్రాతృత్వం పెంపొందచేసే శాంతి మార్గ పత్రికలు అధ్యాత్మిక పత్రికలు చాలా వెలువడ్డాయి. అందులో శాంతిపత్రిక ముఖ్యమైనది.

శాంతియే సర్వసౌఖ్యాలకు నిలయం అని వేదాంతులు, భక్తులు నుడివారు. చంచలత్వం, చపలత్వం, ఆందోళన, విషాదం, వంచన, తృష్ణ, ఆవేదన, వ్యామోహంతో మునిగి వుండి పరితపించుచున్న మనదేశాన్ని శాంతి సందేశ వ్యాపనచే చల్లపరచాల్సిన అవసరం వుంది. ఇట్టి మహోత్కృష్టమైన కార్యాలన్ని శ్రీ శాంతి ఆశ్రమం చేపట్టి లోకశాంతిని గోరి ప్రచారం చేస్తోంది.

స్వామీజీ అమెరికా నుండి వచ్చాక 1928లో ఆంగ్లంలో 'పీస్' తెలుగులో 'శాంతి' అన్న పేరుతో పత్రికలు నడిపారు. త్యాగరాజ కీర్తనలు పత్రిక చివర ప్రచురించేవారు. అప్పటి శాంతి పత్రిక ఎడిటర్‌గా శ్రీ స్వామి రాజేశ్వరానంద వుండేవారు. మొదట్లో పరమార్థ విషయక మాసపత్రిక భక్తి జ్ఞాన వైరాగ్య మాసపత్రిక అన్న శీర్షికలుండేవి. సతచిత్ ఆనంద, మాసపత్రిక అనియు శీర్షిక వుండేది.

పత్రిక నడపటం అనేది బృహత్తర కార్యం. పత్రిక నడపడానికి కావలసిన ధనం సర్దుబాటు కాలేదు. అంచేత 16 ఏండ్లు శాంతి పత్రిక మూలపడింది. ఈలోగా స్వామీజీ మద్రాసువెళ్ళి అక్కడ ఒక స్నేహితుని సాయంతో విరాళాలు సేకరించారు. 'ఆంధ్ర రాష్ట్ర అవతరణ' స్వామీజీ జన్మదిన ప్రత్యేక సంచికలు వెలువడ్డాయి.

# పీస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండిక్ స్టడీస్ శాంతి భారతీ సదన్

శ్రీ కె. సచ్చిదానందమూర్తిగారి ప్రోత్సాహంతో, ప్రోద్బలంతో ఆగష్టు 1952లో 'శాంతి భారతీ సదన్' అనే సంస్థ ప్రారంభించబడింది. భారతీయ ఇతిహాస కళా సంస్కృతీ సాహిత్య తత్త్వ శాస్త్రాల అధ్యయనం, ప్రాచీన సంప్రదాయాన్ని విస్మరించకుండా నాగరికత, విజ్ఞానం దాని ద్వారా అభివృద్ధి గుర్తుంచుకొని నూతన దర్శనం ఒక దానిని అవిర్భవింపజేయడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం. దీన్ని స్థాపించినందుకు దేశవిదేశ ప్రముఖులెందరో ఉత్తరాలు వ్రాశారు. వారిలో డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ, విశ్వవిఖ్యాత తత్త్వవేత్త నోబెల్ బహుమతి పొందిన లార్డ్ బెట్రాండ్ రస్సెల్ గారు, డా॥ పట్టాభి సీతారామయ్యగారు, డా॥ వి.వి. గిరి గారు, ఆచార్య రంగాగారు ఉన్నారు.

## పరిశోధనా యోగసాధన సప్తాహం

ఆత్మసాక్షాత్కారం ఇప్పుడు ఇక్కడే పొందాలనే తీవ్ర జిజ్ఞాస కలిగిన భక్తుల కొరకు ది. 6-2-96 నుండి ది. 8-2-96 మరియు ది. 15-2-96 నుండి ది. 21-2-96 వరకు సాధు ప్రోటోప్లాజమ్ (పద్మ నాభ యోగి) ఋషీకేశ్, హిమాలయాల వారిచే సప్తాహం నిర్వహింపబడింది. శిక్షణ ముగిసాక ప్రశంసా పత్రాలు మాతాజీ అందచేసారు.

ఆధునిక విజ్ఞాన శాస్త్రం ప్రకృతి రహస్యాలు మహావాక్య వివరణ, పంచకోశ విశ్లేషణ, నిత్యానిత్య వస్తు విచారణ భౌతిక శాస్త్రం మొదలైన ఎన్నో విషయాలు ఆధారంగా తరగతుల్లో బోధన జరిగింది. అనేక పట్టణాల నుండి వివిధ వృత్తులవారు వ్యయ ప్రయాసలకోర్చి వచ్చారు.

శ్రీ యోగి ప్లోటోప్లాజం వారి మార్గదర్శకత్వంలో శాంతి చైతన్యగారు ఆశ్రమ విద్యార్థులకు హఠయోగ పరిచయ కోర్సులో శిక్షణనిచ్చారు. శిక్షణ తర్వాత యోగ్యతా పత్రాలు ఇచ్చారు. 1998లో శ్రీ స్వామి ఓంకార్ గారి పేరున ప్రపంచ శాంతి బహుమతులు నలుగురు ఆశయ సిద్ధి సాధించిన సాధక భక్తులకివ్వబడ్డాయి. ప్రతీ సంవత్సరం ఈవిధంగా శాంతి బహుమతులిస్తున్నారు.

పవిత్రమైన 'ఓం' హిందూ మతాన్ని తెలుపుతుంది. అది మధ్యాంతాలు లేకుండా అన్నిటిని తనలో లీనం చేసుకుంది ఈ అక్షరం. ఇది అన్ని మతాలలో వుంది. ఇది అందరి హక్కు కావున 'A' బౌద్ధమని, 'U' క్రైస్తవమని, 'M' ఇస్లామని, AUM కలసి హిందూ 'ఓం' అనవచ్చును.

తరువాతనున్న శిలువ క్రీస్తు యొక్క చిహ్నం. ఇతరులకోసం తనను తాను అర్పించుకుని, త్యాగం చేసిన వ్యక్తి ఏసుక్రీస్తు. మన చేతులు చాచి చూస్తే ఈ గుర్తు గుర్తుకొస్తుంది. ఈ శిలువలో ఏసుక్రీస్తు త్యాగం గోచరిస్తుంది. 'Ho I am with you always' అన్న శబ్దం మనకు వినబడుతుంది.

తర్వాతనున్న అర్థచంద్రుడు నక్షత్రం ఇస్లాం మతాన్ని తెలుపుతుంది. ఒక బలమైన శక్తిగా రూపొంది తాను ఇతరులకు వశమగుటన్నది తెలుపుతుంది. నక్షత్రం గుర్తు తెలివిగల వ్యక్తి యొక్క జన్మాన్ని తెలుపుతుంది. ఇది చాలా ఉన్నతమైంది. వెయ్యి రేకుల పద్మంలో బ్రహ్మ రంధ్రం దేవుని స్థితిని, సత్యాన్ని తెలుపుతుంది.

ఈ చిహ్నానికి మధ్యన అగ్ని కన్పిస్తోంది. ఇది పార్శీయులు చిహ్నం జురాష్ట్రియన్ల చిహ్నమిది కూడా. వారు అగ్నిలేక సూర్యుని అరాధిస్తారు. అగ్ని పవిత్రమైంది. అనంత కాంతిలో ఈ అగ్ని కాంతి కలదని పార్శీల నమ్మకం.

కావున ఇది సర్వమత చిహ్నం. ఈ గుర్తుకు క్రింద 'Inhale and Exhale Peace thy birth right' అని వ్రాసి వుంది. ఇది పరిపూర్ణత కలిగి వుంది. దీన్ని ధ్యానంచేస్తే మనకి కృష్ణ, బుద్ధ, శివ, క్రీస్తు, మోజెస్, మొహమ్మద్, జురాస్టర్, యోగులు అందరూ మనవద్దే ఉన్నారన్న భావన అందరి హృదయాల్లో శాంతిని నిలుపుటయేగాక ప్రపంచ శాంతికి తోడ్పడుతుంది.

విశ్వమత చిహ్నాన్ని ఏ ప్రాంతవాసులు ఏ దేశవాసులు దర్శించినా ప్రశంసించేవిధంగా వుంది. హిందూ, క్రైస్తవ, బౌద్ధ, ఇస్లాం మతాల ప్రధాన అంశాల ప్రాతిపదికగా, ఆలోచనా పరంపరల అవగాహనతో సమ్యగధ్యయనంతో ఏర్పాటయింది, ఈ విశ్వమత చిహ్నం. ఆశ్రమానికి విచ్చేసిన ఎంతో మంది విశ్వమత చిహ్నాన్ని ఛాయాచిత్రాలుగా పరిగ్రహించుకొని అంతరార్థాలు గ్రహించి తరిస్తూ వుంటారు.

ప్రాకృతిక అనుభూతులతో, మహత్తర, పవిత్ర, తీర్థ స్థల సామీప్యంలో ఉన్నట్లుగా భావిస్తారు.

## నిర్వాణ మందిరం - సమాధి మందిరం

ఒక వ్యక్తినిబట్టి ఒక ప్రాంతానికి ఒక శక్తి ఏర్పడుతుంది. ఆపాదిత శక్తినిబట్టి జనాకర్షణ వుంటుంది. ఓంకారస్వామి ఆంధ్రదేశంలోనేగాక, భారతదేశంలోను యావత్ ప్రపంచంలోను బహుదేశాలలో గొప్ప కీర్తి గడించినవారు. ఆయన సందేశాలకు ప్రపంచ వ్యాప్తి శక్తి వుంది. ఆయనకు అనుచరులు వున్నారు. ఆయనకు సంబంధించిన నిర్వాణ మందిరం శాంతి ఆశ్రమంలో ఉంది.

ఇక్కడ పూజ్య స్వామి ఓంకారజీ నివసించేవారు. అందరకు ఇక్కడే దర్శనం ఇచ్చేవారు. ఇక్కడ స్వామి వారెంతమందికో దివ్య సందేశాలిచ్చారు.

స్వామివారి జన్మదినోత్సవం సమయాలలో ప్రతీ సంవత్సరం ఉదయం 5 గం॥ల నుండి భక్తులకు బయట ఆవరణలో దర్శనమిచ్చేవారు. అప్పటి నుండి ఇప్పటివరకు జన్మదినోత్సవానికి దేశ, విదేశ, ప్రాంతాల నుండి సుమారు 10,000 మంది వరకు వచ్చి సందేశాలు వింటున్నారు. మాతాజీ, శాంతి, శేషమ్మగార్లు మొదలైన వారందరు అతిథులకు కావాల్సినవి చూసేవారు. ఈ ఆవరణలో చక్కని పూలవనం వుంది. దీని ఎదురుగా శివలింగం, నంది, వినాయకులతోపాటుగా గాంధీ, శ్రీకృష్ణ, క్రీస్తు, బౌద్ధ విగ్రహాలు నాలుగు ప్రక్కలా ఉన్నాయి. ఇక్కడంతా స్వామీజీ సూక్తులు తెలుగులో, ఇంగ్లీషులో ప్రదర్శించారు. దీని ప్రక్కనే సమాధి మందిరం వుంది.

సన్యాసులకి, స్వాములకి సంబంధించి మనకు సమాధులు చాలా ముఖ్యమైనవి. స్వామీజీ సమాధి దగ్గరికి వెళ్ళి మనం మౌన ముద్రని ధరిస్తే, ఆ స్వామీజీ చరిత్రను ఒక్కసారి మననం చేసుకుంటే స్వామి కార్యకలాపాలు సర్వం కళ్ళముందర అలా అలా దృశ్యమానమై స్ఫూర్తిని పొందుతాం. శాంతి ఆశ్రమంలోని సమాధి మందిరం అటువంటిదే.

శ్రీ స్వామీజీ 1982 జూన్ 10న దైవసాయుజ్యం పొందారు. ఆశ్రమ కమిటీ స్వామివారికి సమాధి మందిర నిర్మాణానికి విరాళాలు వసూలు చేస్తుంటే

# విశ్వనాథాలయం

"అలయముల్ పవిత్ర హృదయమ్ములు కోరు ప్రశాంత చిత్త శాం
త్యాలయముల్ కృతాఖిల మహోఘు లయంబొనరించునట్టి దే వ్యాలయముల్"

అన్నారు ఒక కవి. పవిత్ర హృదయాలే గుడుల్ని కోరుకుంటాయి. ప్రశాంతమైన చిత్తశాంతి పొందాలంటే ఆలయాలే అవసరమైనవి. చేసిన పాపాలు పటాపంచలు చేయగలశక్తి కేవలం ఒక దేవాలయాలకీ వుంది. పురుష దైవాల ఆలయాలే దేవాలయాలు. స్త్రీల ఆలయాలు దేవ్యాలయాలు. శాంతి ఆశ్రమంలో గల విశ్వనాథ దేవాలయం భక్తులకు ఒక ఆకర్షణీయ కేంద్రం.

ఈ గుడి ఆశ్రమానికి ఎగువ భాగంలో కొండ చివర వుంది. కొండ ప్రారంభం నుండి ఆలయం వరకు మెట్లు వున్నాయి. మెట్లకు తూర్పువైపున శ్రీ కోదండరాముని శిలావిగ్రహం, పడమర ఏసుక్రీస్తు శిలా విగ్రహం, దాని ప్రక్కన పెద్ద శిలువ నిర్మించారు. మెట్లు ఎక్కి వెళ్ళగా కొండమీద విశాలమైన సమ ప్రదేశాలలో చక్కని మండపంలో శివలింగం, నందికేశ్వరుడు, విఘ్నేశ్వర విగ్రహాలు ప్రతివారు నిత్యపూజాదికాలు చేసుకోవడానికి అనువగు వేదికలు చుట్టూ నిర్మించారు. చేరువనే ఎత్తగు వేదికపై ధ్యానమూర్తి అయిన పన్నగ భూషణుడగు పరమశివుని విగ్రహం నేత్రానందంగ వుంటుంది. అచటనే భక్తులు సూర్యోదయ, సూర్యాస్తమయ సమయాలలో కూర్చొని ధ్యానం చేసుకోవడానికి అనువైన వేదికలున్నాయి. శివుని విగ్రహం ముందుగల పారిజాత వృక్షం నిరంతరం లింగంపైననే పువ్వులు పడేటట్లు పుష్పిస్తూ వుంటుంది. ఈ ఆవరణలోనే నూతనంగా కుటీరం నిర్మించబడింది. అచట నుండి తూర్పుగా వెడితే శాంతి గిరి ఉంది. అక్కడ కూడా ఏకాంతంగా ధ్యానం చేసుకోవడానికి వేదికలు నిర్మించారు. పర్వదినాలలో ఎందరో భక్తులువచ్చి ఈ ఆలయాన్ని దర్శించి పూజలు చేసికొని వెడుతుంటారు. ఇక్కడ కోదండరామ విగ్రహాన్ని శ్రీమతి సరస్వతీదేవి, ఏసుక్రీస్తు విగ్రహాన్ని శ్రీమతి సోదరి శాంతాదేవి (స్విట్జర్లాండు) బెట్టీ ఫారెస్టర్ ప్రతిష్ఠ చేసారు.

విశ్వనాథాలయం విశ్వదైవాలకు ఆవాసయోగ్యమైన విశ్వ ప్రజలలోని ఆస్తికులను ఆకర్షించే ఒక కేంద్రంగా భాసిల్లుతోంది.

ఆస్తిక మహాశయులు ఈ శాంతి స్తంభం దగ్గరికి వచ్చేటప్పటికి ఇక్కడ పీఠస్థలిని చేరుకునేటప్పటికి ఒక శాంతియుత వాతావరణంలో ఒక విశ్వజనీన వాతావరణంలో అడుగుపెట్టేమని భావించేలా వుంటుంది.

## పవిత్ర సంఘటనలు

తరువు లతిరస ఫలభార గురుతగాంచు - నింగి వ్రేలుచు అమృతమొసంగుమేఘు
దుద్ధతులుగారు బుధులు సమృద్ధిచేత - జగతి నుపకర్తలకు నిది సహజ గుణము
-భర్తృహరి

నిస్వార్థంగా సేవచేయడంలో చెట్లు, మేఘాలు ఎంతగానో పాత్ర వహిస్తున్నాయి. అటువంటి నిస్వార్థ పాత్ర ఓంకారస్వామి వహించారు. సత్యాన్ని తెలుసుకుందాం అనుకునే ప్రతిఒక్కరు ఉత్తమమైన మానవజన్మలో రెండు పవిత్ర లక్షణాలుంటాయని గ్రహించాలి. ప్రాకౌ, పశ్చిమ దేశాలలో ఎవరైనా మొదటవారి దేశం గురించి, పిదప మానవత గురించి ఆలోచించాలి అనగా 1) స్వార్థరహితమైన క్షణాలు లేక నిస్వార్థపరులుగ జీవితం గడపటం. 2) దేవుని స్థితిని, ఉనికిని తెలుసుకొనుట.

నిస్వార్థ జీవనానికి, ఏ బహుమానం ఉండదు. సేవాభావమే అతనికి కానుక. పరమాత్మకై జీవుడు ధ్యానంచేసి అతనిని గుర్తించి లోపల, వెలుతురులలో అతని కాంతిని చూడగలుగుతాడు. వెంటనే అతనిలోని స్వార్థం చచ్చిపోతుంది. తనకు కల్గిన జ్ఞానంలో ఇతరుల నుండి ఏమి ఆశించడు. ఈ రెండు రకాల వారిలో ఎవరు గొప్ప? దీనిలో ఏది ప్రపంచానికి మేలు చేస్తోంది? ఏది ఎక్కువ నిస్వార్థమైంది?

"స్వార్థపరుడు భూమికి బరువు, నిస్వార్థ జీవి మానవతకు దిక్కు. మానవుడు కర్మయోగివలె దేవుని ప్రతిరూపాలుగా సాటి మానవులను భావించాలి. ధ్యానంచేస్తూ మౌనంగా, శాంతి స్థాపన కోసం ప్రయత్నం చెయ్యాలి." అన్న స్వామీజీ జీవిత గమనం నుండి మనం రెండు విధాలైన పవిత్ర సంఘటనలు చూస్తాం. ధ్యానం చేసేటపుడు వారు శరీరం, మనసు, హృదయం, ఆత్మలన్నిటినీ మర్చిపోతారు.

1950 అగష్టులో స్వామీజీ వాల్తేరు ఆశ్రమంలో వున్నప్పుడు ఒక దృశ్యాన్ని

కాని ఇది ప్రతి ఒక్కరిలో భగవంతుని చూడగలగటం నిస్వార్థ పరాయణత ఈ సంఘటనలో కనిపిస్తుంది.

ఒక్కొక్క సంఘటన ఒక్కొక్క ప్రత్యేకతతో వుంటూ వుంటుంది. సవాలక్ష పవిత్ర సంఘటనలకు శాంతి ఆశ్రమం కేంద్ర స్థానం.

## ధరిత్రితో సమానమైన పవిత్ర చరిత్ర గల పూజ్యమాత జ్ఞానేశ్వరి

ఓంకారస్వామివలన అనేకమంది శిష్యులు ప్రబోధకులై జ్ఞాన ప్రచారంలో తమ విధ్యుక్త పాత్రను యథోచితంగా నిర్వహించారు, నిర్వహిస్తున్నారు. 'గురువుల నెత్తిమీద శతకోపరం పెట్టనివాడు శిష్యుడే' అన్నటువంటి శిష్యులుకారు. ఓంకారస్వామి శిష్యులు. గురువుకి తగ్గ శిష్యులు. గురువు మెచ్చుతగ్గ శిష్యులు. ప్రజలచే శహభాష్ అని పిలుచుకున్న శిష్యులు.

బాల్యంలోనే జ్ఞానేశ్వరి దేవి మానవ జన్మయొక్క గమ్యాన్ని తెలుసుకొని, పరమ పూజ్యులైన ఓంకారస్వామిని గురువుగ భావించి, సేవచేసిన సేవాపరాయణురాలు. కైలాసగిరిలో ఓంకారస్వామి సంవత్సరంపాటు మౌన వ్రతం చేపట్టినపుడు ప్రతి దినం ఆశ్రమంకు భోజనం తీసుకుని, కైలాసగిరి ఎక్కి స్వామీజీ ధ్యానంలో నున్నపుడు మౌనంగా ఆయన కేంకావాలో అమర్చి సాయంత్రం వారు లేచేవరకు వేచియుండి వారికి ఆహార సదుపాయాలు కలుగజేయడం, మౌనంగా ప్రతిరోజు ఈవిధంగా గడపడం అందులో బాల్యంలో మరీ కష్టం. దైవానుగ్రహం ఒకప్రక్క, గురువుగారి ఆశీర్వాదం ఒక ప్రక్క ఆమె జీవితాన్ని మలుపుతిప్పింది. తన ప్రేమనందరికీ అందిస్తూ తాను నిరాడంబర జీవితం గడిపిన భక్తురాలు జ్ఞానేశ్వరి.

ఆశ్రమంలోని గురుకుల బాలబాలికలకు అక్క అమ్మ అన్నీ ఆమె! సోదరి, స్వామీజీ చివరిరోజుల వరకు ఆమె వారికి తల్లి ప్రేమనందించారు. వేర్వేరు ప్రాంతాలలో వున్న 5 ఆశ్రమాల కార్యకలాపాలను చూడడం చాలా కష్టం. సాధ్యం కానిది కూడ. కాని ఆమె ఏనాడు ఈ బాధ్యతకై చింతించడంగానీ, అలసి పోవటంగానీ ఎరుగరు. 'క్షమయాధరిత్రీ' అన్నట్లుగ భూదేవి కున్నంత సహనం వీరిసొత్తు. ప్రశాంతంగా ఎప్పుడూ చెరగని నవ్వుతో ఆశ్రమానికి వచ్చే భక్తులందర్ని

తెల్లవారేవరకు బాధ తగ్గలేదు. బహుశా దైవం ప్రాక్‌పశ్చిమ దేశాలలో దైవకార్యాలు చేయడానికి ఆమెను రక్షించాడేమో !

"ఆమె నాకు గురువు, చెల్లెలు, బిడ్డ, స్నేహితురాలు సర్వం కావడం నా అదృష్టం" అని స్వామీజీ తన చరిత్రలో వ్రాశారు. ఆయన 'నా చెల్లి పునర్జన్మ' అని పుస్తకం వ్రాశారు. తన శరీరం వదిలిన పిదప జ్ఞానేశ్వరే ఆశ్రమాభివృద్ధి చేస్తుందనీ, ఆధ్యాత్మిక గురువని స్వామి విల్లు వ్రాశారు. ఆమె సర్వాంతర్యామిలా, వంటశాలలో, పిల్లల సంరక్షణలో రోగుల పరిచర్యలో ఎక్కడ ఏ అవసరం వుంటే అక్కడ కనపడుతూ వుంటుంది. ఇంత చక్కని నమ్మకం స్వామీజీకి ఆమెపై.

తన గురించి ఏనాడు ఆలోచించక, ఇతరుల గురించే ఆలోచించే వ్యక్తి ఆమె. ఒకసారి ఆమెను కలసినవారు ఆమెను మర్చిపోలేరు. ఆమె చిరునవ్వు ముత్యాల శబ్దంలా ఉంటుంది. ఆమె జీవితం మన మందరం అనుసరించదలచిన పథం. ఆమె ఒక్కసారి చల్లని పూల గంధంవలె, ఒక్కోసారి, తుఫానుగాలివలె నుంటుంది. ఆమె శక్తి, ధైర్యం, ఆశ్చర్యం కల్గిస్తాయని సోదరి సుశీల అన్నారు.

స్వామి చిన్ననాటి నుండి ఆమెను ఒక సాధకురాలిగా తీర్చిదిద్దారు. ఋషి కణ్వుడు ఏవిధంగా శకుంతలకు శిక్షణ ఇచ్చారో ఆవిధంగా ఆమెకు స్వామీజీ శిక్షణ ఇచ్చారు. 'అమ్మాజీ' అని స్వామితో పిలువబడే ఆమె నేడు మాతా జ్ఞానేశ్వరిగా మారింది. విశ్వమత సంఘానికి మాతృమూర్తిగా రూపుదిద్దుకుంది.

భారతదేశంలో తత్త్వ శాస్త్రమైనా, ఏ శాస్త్రమైనా ప్రజలను కాదన్నది ఏదీ లేదు. ఈ దేశంలో సర్వ శాస్త్రాలు, సర్వజ్ఞాన శాఖలు అన్నిటికి కేంద్ర స్థానం దైవమే జడత్వం నుంచి చైతన్యం ఉద్భవించడమే జ్ఞాన లక్షణం. ఉన్న చైతన్యం ఉన్నత దిశలకు, దశలకు చేరడమే లక్ష్యం.

పాటలు పాడి, భక్తులచే చుట్టుప్రక్కల గ్రామాల్లో ప్రార్థన, సంగీతం, ఉపన్యాసాది కార్యక్రమాలు చేయించి ఎవరైనా తనకు ప్రేమతో ఇచ్చిన కానుకలను వెంటనే ఆశ్రమానికి ఇచ్చేవారు. ఈ ఆశ్రమాన్ని వారు తమ ఆధ్యాత్మిక నివాసంగ భావించారు. పీస్ పత్రికల్లో ఆశ్రమ కార్యక్రమాలన్నీ వీరి పేరుతో ప్రచురించారు. గ్రామాల్లో, పట్టణాలలో పర్యటించినపుడు ఆ గ్రామ పట్టణ జమిందార్లు చక్కని ఏర్పాట్లు చేసేవారు. స్వామీజీకి వీరన్నా వీరికి స్వామీజీయన్నా చాలా ఆత్మీయత.

స్వామి రాజేశ్వరానంద : వీరిది మద్రాసు. అక్కడి నుండి తోటపల్లి ఆశ్రమానికి వచ్చారు. స్వామీజీ లేనప్పుడు వీరు పీస్ పత్రికను నిర్వహించేవారు. 'మహదేవన్' మద్రాస్ ఫిలాసఫీ శాఖ చైర్మన్‌గారిని ఇచటకు తీసుకువచ్చి ఉపన్యాసాలిప్పించారు. రాజేశ్వరానంద గారు పండితులు. వీరు శంకరాచార్య రచనలకు అనువాదం చేసారు. వ్యాఖ్యలు వ్రాశారు. స్వామీజీ బదరీ యాత్రలో అమెరికా యాత్రలో నున్నప్పుడు ఆశ్రమ భక్తులకు ఉపదేశాలిచ్చేవారు.

శ్రీ రామానంద తీర్థ : వీరు ఆశ్రమాభివృద్ధికెంతగానో కృషిచేశారు. వీరికి స్వామికి చక్కని మైత్రి వుంది. స్వామి రామతీర్థులు వీరికి గురువులు. వీరి ఆశయ సాధనకై ఆశ్రమంలో శ్రీరామ తీర్థ శిక్షణాలయం స్థాపించారు. దీనికై వీరు ఒక భవంతిని కూడా ఏర్పాటుచేశారు. వీరు చాలాకాలం ఆశ్రమ ఉపాధ్యక్షులుగా వున్నారు.

శ్రీ నిర్వాణానంద స్వామి : వీరు గొల్లప్రోలు కరణం గారు. స్వామివారి ఉపన్యాసాలకు తెలుగులో అనువాదం చేయటం, చేయించటం చేసేవారు. శాంతి, పీస్ పత్రికల ముద్రణకు ప్రింటింగ్ వ్యవహారాలు చూసేవారు. చాలాకాలం ఆశ్రమాభివృద్ధికి తోడ్పడ్డారు.

శ్రీ స్వామిని వినమ్రానంద సరస్వతి : స్వామిని వినమ్రానంద సరస్వతి పేరుకు తగ్గ గుణసంపద గల స్వామిని. పువ్వు పుట్టినప్పుడే వికసించినట్లు బాల్యం నుండే ఈమెకు ఆధ్యాత్మిక సుగుణాలు, ఆధ్యాత్మిక చింతనా అలవడ్డాయి. వీరు 1964 మార్చి 4వ తారీఖున విశాఖపట్నంలో జన్మించారు. బి.ఏ., వరకు బరంపురంలో చదివారు. చిన్న వయస్సులోనే శ్రీ చిదానంద స్వామివద్ద మంత్రోపదేశం పొందిన అదృష్టవంతురాలు. 1989లో తోటపల్లివచ్చి ఆశ్రమాన్ని చూసి తిరిగి భువనేశ్వర్ వెళ్ళి కొన్నాళ్ళున్నారు. 1992లో మళ్ళీ తోటపల్లికి వచ్చి శ్రీ చిదానంద స్వామితో

కొన్నారు. వీరు 1971 నుండి జీవితాంతంవరకు ఆశ్రమ గౌరవాధ్యక్షులుగా వున్నారు. ఒకసారి వీరు స్వామీజీ జన్మదినోత్సవ సభలో 'కుచేలుడు' నాటిక ఆశ్రమ ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలైనవారిచే వేయించి వారు కూడా ద్వారపాలకుని వేషం వేసారు. కుచేలుడుగా శ్రీ దివాకర్ల రామమూర్తిగారు వేశారు. వీరు చక్కని రచనలు చేసారు. తత్త్వమసి, సాంఖ్యకారికలు, భక్తకుచేల, యజ్ఞవల్క్య, శ్రీరామ విప్రవాసం మొదలైనవాటి పాత్రలు నాటకాలు కూడా రచించారు. ఇవి సులభశైలిలో ఉన్నాయి. వారు రచించిన నాటకాలతోపాటు పాత్రలు కూడా నటించేవారు. వీరు అజన్మ బ్రహ్మచారి. వారి ముఖాలలో నిరంతరం కనిపించే చిరుదరహాసం, మృదుభాషణ, వినయశీలత్వం, సత్యధర్మాది సత్సంపన్నత ప్రతి కదలికలో చూస్తాం. లోకశాంతికి ఆశ్రమం చేస్తున్న నిస్వార్థ సేవలో వీరు భాగస్వాములు.

సోదరి బోడా సుభద్రాదేవి : ఈమె అనారోగ్యంతోవున్నా ఆశ్రమానికి వస్తూ సేవ చేసిన భక్తురాలు. భర్త సత్యనారాయణ, కుమార్తె కృష్ణ కుమారిని ఆశ్రమ పాఠశాలయందే ఉంచారు.

సనకా రామారావు : వీరు సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసి రిటైర్ అయి చివరి వరకు స్వామివద్దనే గడిపారు. స్వామీజీకి కుడిభుజంగా వుంటూ, శ్రీవారి సందేశాలను తెలుగు భాషలో అనువదిస్తూ చేసిన సేవ అమోఘం. వీరిని - ఆశ్రమానికి 'జనకమహరాజ్' అని స్వామి పిలిచేవారు. ధర్మం, సత్యం, నిస్వార్థత, క్రమశిక్షణ, స్వయంశక్తి అను లక్షణాలు వీరివద్ద నుండి గ్రహించవచ్చు. వీరి జీవితం ప్రతిఒక్కరికి ఉదాహరణ. సుమారు 40 సం॥ ఆశ్రమ జీవితం గడిపిన కర్మయోగి. ఓంకారస్వామి ఇంగ్లీషులో ఉపన్యాసాలిస్తే, రామారావుగారు విశదీకరించి, విపులంగా ప్రజలకందించేవారు. వీరు నివసించే కుటీరం ఒక గ్రంథాలయం. గ్రంథాలయ భవనాని కందుకనే 'సనకా రామారావు స్మారక చిహ్నమని' పేరు. ఈ భవనానికి కమిటీ సభ్యులు, భక్తులు శ్రీ రామారావుగారి సోదరి విరాళాలిచ్చారు. రామారావుగారి సోదరి 2 లక్షల పైన ఖర్చు పెట్టారు.

నడింపల్లి తిరుపతి రాజు : వాక్చాతుర్యం, ఆకర్షణ, ప్రత్యేకతలు కలిగిన వీరు కరుణకు ప్రతిరూపులు, నిరాడంబరులు. ఉన్నత ఆశయాలు కల్గి అన్ని రంగాలో

లక్ష్మణదొర - చిత్రాడ : వీరు సాయి మందిరంలో ఉండేవారు. వ్యవసాయం, పశువుల సంరక్షణ చూస్తూ వుండేవారు. వీరు తమ కుటీరంవద్ద పావురాలు, కుందేళ్ళు, నెమళ్ళు మొదలైన పెంపుడు జంతువులను పెంచేవారు. హైస్కూలు వెనుక భాగంలో సుమారు 25 ఎకరాలలో వరి, మినుము, వగైరాలు పండిస్తూ ఆశ్రమానికి బియ్యం లోటు లేకుండా చేసేవారు. చివరి దశలోనే చిత్రాడ వెళ్ళారు. వీరి సేవలు మరువలేనివి.

శ్రీమతి సీతాదేవి : ఈమె సోదరులు శ్రీ లక్ష్మణ దొరగారు. ఈమె మైత్రేయ ఆశ్రమంలో అనేకరకాల పండ్లు, ఆకుకూరలు, కాయగూరలు పండించి ఆశ్రమ భక్తులకు ఆశ్రమ వాసులకు పంచుతూ సేవచేశారు. వీరు మాతాజీకి మరియు లక్ష్మిగారితోపాటు వంటశాలలకు కావాల్సిన వంటకాలు గురించి సలహాలు ఇవ్వటంగాక పర్యవేక్షించేవారు.

శ్రీ కె. సచ్చిదానంద మూర్తిగారు : వీరు ప్రాక్ పశ్చిమ గ్రంథాలను పఠించిన విజ్ఞానవంతులు, తత్త్వ శాస్త్రజ్ఞులు. శ్రీ పూరీ గోవర్థన పీఠాధిపతులు శ్రీ శంకరాచార్యులవారు వీరికి సాహితీరత్న అను అమూల్యమైన బిరుదునిచ్చి సత్కరించారు. వీరు ఆశ్రమంలో ఇండిక్ స్టడీస్ పీస్ ఇన్స్టిట్యూట్ ఉద్యమానికి ప్రేరకులు, ప్రోత్సాహకులు. సనాతన భారతీయ విజ్ఞానాన్ని వెలికితీసి ప్రస్తుతసామాజికుల కందించటం వీరి ప్రధానోద్దేశం.

శ్రీ మర్రి చెన్నారెడ్డిగారు : వీరిది సికింద్రాబాద్. ప్రముఖ రాజకీయవేత్త శ్రీస్వామి వారి ఆశీస్సులకొరకు ప్రతీ సంవత్సరం శాంతి ఆశ్రమానికి వచ్చేవారు. ప్రస్తుతం కరెంటు, తారు రోడ్లు మరియు బస్ రూటు రావడానికి కీలక వ్యక్తులు వీరు. ఎన్ని పనులలో ఉన్నా శాంతి ఆశ్రమాభివృద్ధికి ఎంతగానో సహకరించేవారు. ఇప్పటికీ మర్రి చెన్నారెడ్డి ట్రస్టు తరఫున విద్యకొరకు విరాళం ఇస్తున్నారు.

దాదా టి.యల్. వాస్వాని : స్వామీజీకి ఆత్మీయులు. శరీరాలు వేరు మా ఆత్మ ఒకటే అని స్వామి తెలిపారు. 1928లో పీస్ పత్రిక వచ్చిననాటి నుండి ఎంతో భక్తి, జ్ఞానాన్ని కలిగించే రచనలు చేశారు. చివరివరకు ఆశ్రమానికి సేవచేశారు.

శ్రీ చలికి శ్రీరాములు : ఆశ్రమ నివాసి చిరకాల భక్తులు. ఆశ్రమ కమిటీ సభ్యులు, నిస్వార్థ సేవా తత్పరులు. ఉన్నది ఉన్నట్లు మాట్లాడడం వీరికి ఇష్టం.

# ఆశ్రమ సందర్శకులు

ప్రబోధాలతో మానవుల జీవనశైలులను మార్చివేసే స్వామీజీ తన కార్యకలాపాలవల్ల పవిత్ర కార్యక్రమాల ద్వారా, వివిధాశ్రమ నిర్మాణాల ద్వారా, ఎందరినో సన్నిహితుల్ని చేసుకోగలిగారు. అటవీ ప్రాంతాన్ని అద్భుత శాంతి తపోవనంగా మార్చివేసిన స్వామీజీ ఎందరి హృదయాలలో స్థానం ఏర్పరచుకొన్నారు. అది మాటల్లో చెప్పలేనిది. ఎందరో ప్రముఖులు దేశదేశాల నుండి రహదారి కూడ సరిగా ఏర్పడని రోజుల్లో కూడ ఈ ఆశ్రమాన్ని చూడడానికి వచ్చారు. కొందరు అపుడపుడువస్తే, కొందరు వేసవికాలంలో యాత్రా స్థలంగా భావించి వచ్చేవారు. అటువంటి ప్రముఖుల్లో స్వామీజీకి ఎందరు సన్నిహితులని చెప్పగలం. అందరూ సన్నిహితులే. వీరిలో స్వామీజీ ఆహ్వానంపై వచ్చేవారు. కొందరు చూడాలని వచ్చినవారు కొందరు.

- డా॥ సర్వేపల్లి రాధాకృష్ణగారు ఆశ్రమానికి వచ్చి, ఆధ్యాత్మిక సందేశాలనందించారు.
- 1954 ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ గౌరవ కార్యదర్శి శ్రీ కె. చంద్రమౌళిగారు వచ్చారు.
- 1954లో తెన్నేటి విశ్వనాధంగారు ఆర్థికశాఖామాత్యులుగా ఆశ్రమానికివచ్చి, ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారు.
- 1954లో మద్రాసు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బిక్కిన వెంకటరత్నం చౌదరి గారు విచ్చేసారు.
- 1957లో సామ్యవాద పక్ష నాయకులైన శ్రీ జయప్రకాష్ నారాయణగారు, వారి భార్య శ్రీమతి ప్రభావతీ దేవి తోటపల్లి, వాల్తేరు ఆశ్రమాలను సందర్శించారు.
- 1959లో శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ సోదరి వచ్చారు.
- బౌద్ధమత సాధువైన శ్రీరోజ్ దొరగారు (గవర్నమెంటు ఉద్యోగి) వచ్చి ఉపన్యాసాలనిచ్చారు.

* 1969లో బెంగుళూరు దివ్యజ్ఞాన సభ్యులు బోడ వెంకటరతత్నం, శ్రీ జి. కృష్ణమూర్తి వచ్చారు.
* 1969లో దక్షిణాఫ్రికా వాసులు శ్రీ స్వామీసహజానంద విచ్చేశారు.
* 1969లో శ్రీస్వామి అశేషానంద వచ్చారు. వీరు అంధులు.
* 1969లో శ్రీసాగి సూర్యనారాయణరాజు (అటవీశాఖామాత్యులు) వచ్చారు.
* 1969లో శ్రీ ఎస్.బి.పి.బి.కె. సత్యనారాయణ, జిల్లా పరిషత్ (ఛైర్మన్) కాకినాడ దర్శించారు.
* 1969లో శ్రీమాల కొండయ్య (కలెక్టరు) వచ్చారు
* 1969లో శ్రీ విజయనగరం మహరాజ్ వారొచ్చారు.
* 1970లో దివ్యజ్ఞాన మహా సభలు, రెండు రోజులు జరిగాయి.
* 1972లో కుర్తాళం సిద్ధేశ్వరి పీఠాధిపతి రాక.
* 1972 శ్రీ తోట రామస్వామి పంచాయితీ మంత్రి రాక.
* 1972 శ్రీ సీతారామ యతీంద్రులు, పెదముక్తేవి ఆశ్రమం.
* మార్క్‌మిషన్ (అమెరికా) వారి రాక.
* 1972లో తిరుపతి దేవస్థానం ఛైర్మన్ శ్రీ గోకరాజు రంగరాజు అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్
* శ్రీవత్సవాయి శ్రీరామకృష్ణరాజు గారి సందర్శనం.
* 1977లో శ్రీ ఎక్కిరాల కృష్ణమాచార్యులుగారి రాక.
* 1978లో రాజమండ్రి రామకృష్ణా మిషన్ శ్రీ నందానంద స్వామి శ్రీ బోధా స్వరూపానంద స్వామిరాక.
* దక్షిణాఫ్రికా దర్బన్ శ్రీమాతా నారాయణి, శ్రీస్వామి ఆనంద్ దక్షిణాఫ్రికా నుండి వచ్చి హోమియో వైద్యం గురించి బోధించేవారు.
* 1985లో కెనడా నివాసులు శ్రీ క్రిస్టియన్ బెర్తలెట్, ఫ్రాన్స్ వాస్తవ్యులు

# ఆశ్రమం నిర్వహించే సేవా కార్యక్రమాలు

'సేవ' రెండక్షరాల పవిత్ర పదం. అక్షరాలా పవిత్ర పదం కూడా సేవే. ఆశ్రమాలలో చేరేవారంతా సేవాపునీతులే జీవితాలను పవిత్రతరంగా మలచుకోవడానికి సేవే దైవంగా భావించడానికి శాంతి ఆశ్రమం కేంద్రమైంది.

'సేవ' త్యాగానికి మూలమౌతుంది. సేవ కాలాన్ని పరిమళింప చేసుకోవడానికి మార్గం చూపుతుంది. సేవకు బహుముఖ మార్గాలున్నాయి. ఆ మార్గాలను రకరకాలుగా అన్వేషించి క్రియలలో, కార్యక్రమాలలో నిబంధించే కృషి శాంతి ఆశ్రమం చేపట్టింది. వివిధ శాఖోపశాఖలుగా విస్తరిల్లిన ఆశ్రమ కార్యకలాపాలు ఎప్పుడెప్పుడు ఏం జరిగాయి, ఏవిధంగా జరిగాయి, ఎవరి ప్రమేయాలతో జరిగాయి, వాని ఫలితాలేమిటి అనేవి తెలుసుకోవటం భక్తజన కర్తవ్యం.

- ఉదయం, సాయంకాలం రోజూ లోక శాంతి ప్రార్థన, ధ్యానం చేయటం.
- మాసాంతిక సభలు, సమావేశాలకు ప్రముఖుల, తత్త్వవేత్తలచే ఉపన్యాసాలు ఇప్పించడం.
- శంకరజయంతి, శ్రీకృష్ణజయంతి, బుద్ధ జయంతి, గాంధీ, క్రీస్తు జయంతులు జరిపించుట.
- తరచుగా ఏకాహాలు జరుపుట.
- స్వామీజీ జన్మదినమున ప్రత్యేక సభలు, అన్నదానం వస్త్రదానం చేయడం.
- జయంతి వేడుకలలో శాంతి పత్రిక ప్రత్యేక సంచికలను వెలువరించుట.
- 1954లో జర్మనీలో శాంతి ఆశ్రమ శాఖ స్థాపన.
- ఏలూరులో మోతే నారాయణరావుగారికి సన్యాసమిచ్చుట.
- 1960లో స్త్రీలకు శాంతి వయోజన విద్యాలయం స్థాపన.
- 1977లో శ్రీ వినమ్ర చైతన్య గారి ఆధ్వర్యంలో 18 రోజులు గీతాయజ్ఞం జరిగింది.
- థియసాఫికల్ సొసైటీ సాధన క్యాంపు జరిపారు.
- 1989లో డయాబెటిస్ రోగులకు యోగ చికిత్స శిబిరం నడిపారు. వసతి, భోజనం ఉచితంగా ఏర్పాటు చేశారు.

## శతజయంతి ఉత్సవాలు :

ది. 1-8-1994న శ్రీ ఓంకారుల శతజయంతి ఉత్సవాలు మాతాజీ ఆధ్వర్యంలో జరిగాయి. స్వామీజీ శతజయంతి ఉత్సవాలను శ్రీ చినజీయర్ స్వామీజీ వారు జరిపించారు. ఆ సమయంలో శ్రీ లోకశాంతి ప్రార్థన, లిఖిత జపయజ్ఞం జరిగింది. సంవత్సరమంతా శాంతి ప్రార్థనా స్మరణ చేయటమే గాక యజ్ఞం జరిగింది. ఈ ఉత్సవాల్లో సేవచేయడానికి 400 మంది వాలంటీర్లు కావాలని ప్రకటన ఇచ్చారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండే కాక దేశవిదేశాలనుం డెందరో వచ్చారు. ఎంతో వైభవంగా ఈ ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా 1994 నుండి 1995 వరకు ప్రత్యేక వైద్యశిబిరం, ఒక సేవా కార్యక్రమం క్రింద నడిపారు, వివిధ సేవలనందించారు.

సంప్రదాయ సిద్ధాంతాలలో శాంతి సాధనకు కృషిపై వివిద మత గురు సంప్రదాయాల ముఖ్య వ్యక్తులచే సంప్రదాయక సభలు ఏర్పాటుచేసారు. వారిచే సందేశాలిప్పించారు.

ఈ ఉత్సవాలలో భాగంగా వివిధ సమావేశాల్లో వివిధ సందర్భాల్లో శాంతి ప్రార్థన వివిధ భాషలలో ముద్రించిన కరపత్రాలు శ్రీ గొల్లపూడి నాగేశ్వర్రావుగారిచే ముద్రించబడిన ఓంకారస్వామి 'గీతా సముద్రం' పుస్తకం, సావనీరు మొదలైనవి అవిష్కరించారు. ఈ ఉత్సవాల సందర్భంగా శ్రీ సాగర్‌లాల్, రతన్‌లాల్ కుటుంబ సభ్యులు రు. 1,20,000/- విరాళం ఇచ్చారు. ఈ ఉత్సవాలకు వేలకొలది భక్తులు వచ్చారు. వారి వసతి భోజన సదుపాయాలకై శ్రీ కుదప వెంకటేశ్వరరావు గారు (రాజమండ్రి) ధారాళంగా విరాళం ఇచ్చారు. వీరి తల్లిగారిపేరున 21 వేల రూపాయలు విలువచేసే ధాన్యం బస్తాలు ఆశ్రమానికి అర్పించిరి.

* ది. 9-7-98న శాంతి ఆశ్రమంలో గురుపూర్ణిమ ఉత్సవం మాతాజీ ఆధ్వర్యంలో జరిగింది.
* ది. 28-7-99నాడు చాతుర్మాస్యవ్రతం ప్రారంభించారు. ది. 8-1-99న మాతాజీ 70వ జన్మదినోత్సవం జరిపించారు.
* 2001 ఫిబ్రవరిలో స్వామీజీ 107వ పుట్టినరోజు. ఆశ్రమ ప్రధానద్వారం వద్ద వినాయకుని ప్రతిష్ఠించారు. పూజలు, ప్రార్థనలు చేసి, లోకశాంతి ప్రార్థన చేశారు. సాయంకాలం ఆశ్రమ ఎలిమెంటరీ పాఠశాలవద్దగల

'Sister Elaise Divya Prakash' గారు ఎడిట్ చేసిన 'Life and Teaching of Swamy Omkar' అనే గ్రంథం, పి. ప్రభాకరరావు గారు స్వామీజీతో పొందిన అనుభవాలు 'Celestial Thoughts' అనే గ్రంథం, ఓంకార మందిరంలో మాతాజీ స్వామి స్వరూపానందా ఆవిష్కరించారు.

* ది. 2-3-2003న ఆశ్రమవాసులకు వైద్య సేవల నిమిత్తం ప్రత్యేక వైద్యాలయాన్ని ప్రారంభించారు. 'ఓంకార వైద్యాలయం' అని పేరుపెట్టారు. డా॥ జి.వి. రామారావు (రాజమండ్రి) ప్రారంభించారు. నేత్ర వైద్యులు డా॥ ఎన్. ప్రభాకరరావుగారు జ్యోతిని వెలిగించారు. ఆశ్రమవాసులకు, తదితరులకు వైద్య పరీక్షలు గావించారు.

* 13-7-2003 నుండి 19-7-2003 వరకు స్వామిని వినమ్రానంద గారు సాధనా సప్తాహం నిర్వహించారు. తత్త్వబోధ, విష్ణు సహస్రనామ పారాయణ, భగవద్గీత మొదలైన ప్రవచనాలు, లిఖిత జపం, సత్సంగం జరిగాయి.

* పూజ్యమాతాజీ కొంతమంది ఆశ్రమవాసులకు మంత్రదీక్షణ ప్రసాదించారు.

* ది. 13-10-2003న పూజ్యమాతాజీ జన్మదినోత్సవం జరిగింది. ప్రత్యేక ప్రార్థనలు, భజనలు, వస్త్రదానం, అన్నదానం మొదలైన కార్యక్రమాలు చేసారు. అన్ని ఆశ్రమ శాఖలలో ఉత్సవం జరిపారు. తోటపల్లి ఆశ్రమంలో స్వామిని వినమ్రానంద, శ్రీ వి. హనుమంతరావుగారు, శ్రీ ఎస్. గణపతిరావు గారు, శ్రీ జి. నాగేశ్వరరావు గారు తదితర్ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. మల్లవరం గ్రామంలోని భక్తబృందం విచ్చేసి అఖండ హరేరామ సంకీర్తన ఏకాహం జరిపారు. మహా మృత్యుంజయ మంత్రం, ఓంకార మందిరంలో రోజంతా స్మరించేవారు. శ్రీ గణపతిరావు దంపతుల ఆధ్వర్యంలో ఆయుష్ హోమం నిర్వహించారు. సాయంకాలం సత్సంగం జరిగింది. మాతాజీచే రచించబడిన 'How I Learned English' అన్న చిన్న పుస్తకం ఆవిష్కరింపబడింది.

సత్సంగాలు సత్సంఘాలకు దోహదం చేస్తాయి. సత్సంగాలు దైవిక కార్యక్రమాలవలనే ఇతోధిక వృద్ధిని సాధించగలందుకు శాంతి ఆశ్రమంలోని కార్యక్రమాలు నూటికి నూరుపాళ్ళు దోహదం చేస్తున్నాయి.

సమకూర్చాక భవనాలు ఏర్పడ్డాయి.

వైద్యాలయం : సముద్ర తీర ప్రాంతం అవటంవల్ల ఇక్కడ చేపలు పట్టేవారు, బీదవారు, వైద్య సహాయంకోసం న్యూయార్కువాసి, శ్రీమతి సోదరి సుశీలాదేవి వద్దకు వస్తుండేవారు. ఆమె న్యూయార్కులో నర్సుగా తర్ఫీదు పొందింది. ఆమె వారందరికీ మందులిస్తుండేది. ఈమె పేర తన విరాళంతో సుశీలాదేవి మందిరం నిర్మింపబడింది. ఈమె నిస్వార్థమైన సేవనుచూసి స్వామీజీ మిత్రులు ప్రసాదరావుగారు, డా॥ కిన్ని, డా॥ దినకరరావుగార్లు ప్రతీదినం కొన్నిగంటలు ఆశ్రమానికి వచ్చి వైద్యం చేసేవారు. ది. 24-5-55న విశాఖ రోటరీ క్లబ్‌వారి అధ్వర్యంలో వైద్య కేంద్రం స్థాపించబడింది. డా॥ శ్రీమతి కనకదుర్గాంబగారు ప్రారంభోత్సవం చేసారు. ఈమె విక్టోరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇందు కె.జి. హాస్పటల్ డా॥ శ్రీ పగడాల దామోదరం గారు ఉచిత వైద్య సేవ చేసేవారు. ప్రతీ ఆదివారం పెక్కుమంది బీదలు వైద్య సహాయాన్ని పొందుతుంటారు.

అప్పటి దొరతనం రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఋషికొండపై స్థావరం ఏర్పాటు చేసుకోవడానికి కొన్ని లక్షల ఖర్చుతో రోడ్లు, భవనాలు నిర్మించింది. యుద్ధానంతరం అవి నిరుపయోగమైనాయి. ప్రభుత్వం వేలంపాటవేయగా వాల్తేరు మున్సబుగారైన నారాయణస్వామి అను ఆశ్రమ భక్తుడు కొన్నారు. అతని దగ్గర స్వామి కొన్నారు. ఇక్కడ మూడు ప్రక్కలా సముద్రం, వెనుక బారులు తీర్చిన పర్వతాలు చూచి ఇక్కడ ఆశ్రమం నెలకొల్పితే బాగుంటుందని స్వామి నిర్ణయించారు. యుద్ధ కేంద్రంగా వున్న కైలాసగిరి ప్రదేశాన్ని శాంతి కేంద్రంగా స్వామి మార్చారు. అక్కడ మెహరా మిలటరీ ఉద్యోగి. ఆయన భార్య కైలాసదేవి. వారు స్వయంగా ఆ భవనాలు బాగుచేయించారు. అక్కడ కట్టిన భవనాలను ఆరింటిని కొని దానిని కైలాసాశ్రమంగా మార్చారు.

కైలాసగిరికి నీరు పైకి వచ్చే పైపులు లేవు. అప్పటి ఆర్థిక మంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డిగారు ఈ పథకానికై 40వేల రూ॥లు ధనాన్ని కేటాయించారు. కానీ ఆ ధనం స్వార్థపరులచేతికి చిక్కింది. హాంకాంగ్ నివాసి రతన్‌జీ విరాళంతో నుయ్యి త్రవ్వడానికి ప్రయత్నించారు. కాని విఫలమైంది. ఆ త్రవ్విన ప్రదేశంలో పిల్లలు, భక్తులు పడిపోకుండా స్వామీజీ రాళ్లు నింపి అచట శివలింగాన్ని ప్రతిష్ఠించారు.

ఆశ్రమ సేవకే అర్పించి, ఆశ్రమ వృద్ధియే జీవితాధారమని ప్రాణాల్ని కూడ ఆశ్రమంలోనే వదిలారు. వీరి భార్య లక్ష్మినాయుడు గారు ఛాయవలె సదా అనుసరించి వారికి ఆశ్రమం సేవలో అహర్నిశలు తోడ్పడేవారు.

1971లో కలెక్టరుగారు బీదపిల్లల ఆహార నిమిత్తం విరాళంగా ప్రతీ మాసం 1,000 రూపాయలు ఇస్తామని వాగ్దానంచేసి అలా ఇచ్చేవారు.

వాల్తేరు ఆశ్రమంలో విశాక లయన్స్ క్లబ్‌కి చెందిన వరహాలరావు గారు చెవిటి మూగ పాఠశాల ది. 6-6-74న ప్రారంభించారు. నిత్య ప్రార్థనలు, మాసాంతపు సభలలో ప్రముఖుల ఉపన్యాసాలు జరిగేవి.

గురుకులం : ఇది మొదట 20 మంది పేద పిల్లలతో నడపబడింది. దీని నిమిత్తం 'శాశ్వత అన్నదాన పథకం' ఏర్పాటైంది. దాతలు ఒకే పర్యాయం 1,116 రూపాయలు చెల్లించిన ఎడల ఆ సొమ్ము బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్టు వేసి దానిపై వచ్చు వడ్డీ మాత్రం సంవత్సరంలో ఒకరోజు దాత పేరున అన్నదానం ఏర్పాటు చేయబడింది. బాల్వాడీ పాఠశాలను బి.వి. రమణనాయుడుగారి పేరు పెట్టారు.

శ్రీ డి.ఎస్. శాస్త్రిగారు (పుట్టపర్తి) : శాస్త్రి గారు ట్రైనింగ్, కిచెన్ నిమిత్తమై 5 లక్షలు విరాళం ఇచ్చారు. శ్రీ ఎక్కిరాల కృష్ణమాచారి గారి ఆధ్వర్యంలో ఒక ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి 400 మంది విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య పరీక్షలు, మందులిచ్చుట చేసారు. శ్రీమతి వంగా అన్నపూర్ణ, శ్రీ యస్.యస్. రాజీ, శ్రీ యం.ఎల్. నారాయణ మొదలైనవారిచ్చిన విరాళాలతో పాఠశాల నూతన భవన నిర్మాణం ప్రారంభం చేశారు. 1979లో విద్యార్థుల సంఖ్య 50 మంది. ఇందులో 30 మంది మూగవారున్నారు. శ్రీమతి జగదాంబగారు వారి తండ్రి నాయుడుగారి పేరు భర్త నారాయణగారి పేరున పాఠశాలను ఉన్నత పాఠశాలగా అభివృద్ధి చేయటానికై భవన నిర్మాణానికి 50,000 రూపాయలు విరాళం ఇచ్చారు. 2000 సంవత్సరంలో గురుకులంలో హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్య 60 నుండి 75 కు పెరిగింది.

మూగ, చెవిటి పాఠశాల : విశాఖ లయన్స్ క్లబ్‌వారి సహాయంతో ప్రారంభించారు. 1974 సం॥ నుండి దినదినాభివృద్ధి పొందింది. 25వ ప్రపంచ వికలాంగుల

లయన్స్ క్లబ్ వారు ఆశ్రమానికి 100 మొక్కలను విరాళంగా ఇచ్చారు. దానితో ఆశ్రమ ప్రాంగణంలో నిర్మించిన 1600చదరపు టడుగుల సువిశాల ధ్యాన వేదిక లయన్స్ క్లబ్ గవర్నర్ డా॥ గంగాధరరావు గారు ప్రారంభించారు. శ్రీ మంత్రి శశిధర్ రెడ్డి (పర్యావరణ శాఖామాత్యులు) 1994 సెప్టెంబరు 30వ తేదీన శాంతి ఆశ్రమాన్ని సందర్శించారు.

2000 సం॥లో 'ఓంకార లయన్స్ స్కూల్ ఫర్ ది డెఫ్' ను సాంఘిక సంక్షేమ శాఖ కమీషనర్ శ్రీ వర్ధన్ సందర్శించి పాఠశాలలో క్రొత్తగా నిర్మించిన రెండవ అంతస్థు భవనంలో మూగ విద్యార్థులకు ప్లంబింగ్, ఏ.సి., రిఫ్రిజిరేటర్‌లో శిక్షణను ప్రారంభించారు. ప్రొఫెసర్ కె.వి. రమణగారు ఎస్.సి.ఎఫ్. ద్వారా ఏర్పరచిన 'ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్' ను ప్రారంభించారు. ఇందులో సుమారు 200 మంది పాల్గొన్నారు.

ది. 21-1-2001 నాడు విశ్వశాంతి క్షేత్రం ప్రథమ వార్షికోత్సవం జరిగింది. స్వామి పుట్టినరోజున శ్రీ రతన్‌లాల్ కుటుంబ సభ్యులు అన్నదానానికి భారీ విరాళం ఇచ్చారు. ది. 26-3-2001 ఉగాదినాడు విశాఖలో డి.యస్. శాస్త్రి ప్రశాంతి నిలయం, పుట్టపర్తివారు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఇచ్చిన విరాళంతో, ఆశ్రమంలోవున్న మూగ, చెవిటి విద్యార్థులు ఆశ్రమవాసుల ఉపయోగం కోసం నిర్మించబడిన 'అన్నపూర్ణాలయం' మాతాజీ సమక్షంలో శ్రీ జె. అప్పలరాజు గారు ప్రారంభించారు. ది. 24-4-2001న ఓంకార్ అండ్ లయన్స్ మూగ, చెవిటి పాఠశాలకు వార్షికోత్సవం జరిగింది. విశాఖ మేయర్ శ్రీమతి రాజానగరమణిగారు వచ్చారు. జిల్లా విద్యాధికారి శ్రీమతి అన్నపూర్ణ గారు విచ్చేశారు. ది. 25-7-2001న పాఠశాల స్థాపనలో ముఖ్యకారకులైన శ్రీయం. వరహాలరాజుగార్కి, వారి సేవలకు గుర్తింపుగా, ఘనంగా సన్మానం చేశారు. ఈ పాఠశాల వసతి భవనం శిధిలావస్థలో ఉంది. పైగా సరిపోవడం లేదు. అందువలన మరొక భవనాన్ని నిర్మించడానికి దాతలను కోరగా ప్రముఖ సంఘ సేవకులు శ్రీ యు.యస్. రాజుగారు 10 లక్షల విరాళం ఇచ్చారు. వారిచే ది. 30-7-2001న శంకుస్థాపన జరిగింది.

# కోటగిరి శాంతి ఆశ్రమం

పర్వతాలు, భూమి ఔన్నత్యాన్ని తెలుపుతాయి. కొండలమీద దేవాలయాలుండడంలో పర్వతాల చెంత ఆశ్రమాలు వుండడంలో ఒక విశేషం వుంది. మానవులు తమ సర్వ గర్వాల నుండి దూరం కావాలంటే ఉన్నత పర్వతాలు ప్రకృతిలో వుండే అద్భుతాలు, ఆశ్చర్యాలు చూడాలి. అపార ప్రకృతి సౌందర్యం నిక్షిప్తమైన పర్వత ప్రదేశాలు దర్శనీయ శుభస్థలాలు.

భారతదేశంలో నీలగిరి పర్వతశ్రేణి, అన్ని పర్వత రాజులకు రాణి అని చెప్పబడుతుంది. కోటగిరి - పర్వతాన్ని అలంకరించిన మణిపూస, సౌందర్యలలోనేగాక, ప్రపంచం అంతటిలో ఆరోగ్యమైన ప్రదేశంగా ఇది ప్రసిద్ధి గాంచింది. ఇది సుమారు 8 వేల ఎకరాల విస్తీర్ణం కలిగి సముద్ర మట్టానికి 6500 అట్టడుగుల ఎత్తు వుంది. శ్రీ దాసపల్లి రాణి సాహెబా, శ్రీరాజా సాహెబ్‌గారు కోటగిరిలో వారికి గల విలువైన ఎస్టేటును, తక్కువ ధరకు కేవలం 20,000 రూపాయలకే శాంతి ఆశ్రమ కేంద్రానికై ఇచ్చారు. దాని పేరు లక్ష్మీవిల్లా. ఇది ప్రధాన భవనం. నివాసగదులు, 4 స్నానపు గదులు, అతిథి గది, వరండాలు, వంటశాల, భోజనశాల, కుటీరాలు, విశ్రాంతిగది ఇలా వున్నాయి. విలువైన సామాన్లతో ఎలక్ట్రిక్ బల్బులతో వున్నాయి. ఈ భవనాన్ని చేర్చి ఫల వృక్షాలతో తోటగలదు. 6 ఎకరాల 90 సెంట్ల భూమి వుంది. గ్రంథాలయం, పఠనాలయం, ధ్యానపుగది, ప్రసంగాలకై గది ఏర్పరచారు. ఈ కోటగిరిని స్వామీజీ 'తూర్పు దేశపు కాలిఫోర్నియా' అని పిలిచేవారు. 1960 జూన్‌లో ఇది ప్రారంభించబడింది. లక్ష్మీవిల్లా ప్రార్థన మందిరంలో శ్రీకృష్ణ విగ్రహం, బుద్ధ, క్రీస్తు చిత్రపటాలూ కలవు. ఇచ్చట ప్రకృతి దృశ్యాలు మనోహరం. చలి ఎక్కువ. జపనీస్ తాళ వృక్షాలు, మందార వృక్షాలు వున్నాయి. పాత భవనానికి మారుగా వేరొక ప్రార్థనా మందిరం నిర్మించాలని తలపెట్టి నిర్మించారు స్వామీజీ. దీనికి సుమారు లక్ష రూపాయలు అయింది. సిమెంటుతో చేయబడిన విశ్వమత చిహ్నం, శ్రీకృష్ణ, శ్రీబుద్ధ, శ్రీక్రీస్తు, గాంధీజీ మొదలైన మహాత్ముల చిత్రపటాలతో ఎలక్ట్రిక్ బల్బులతో అలంకరింపబడింది. దాని చెంతనే వున్న పేరితోట (పేర్ గార్డెన్) వలన ప్రతీ సంవత్సరం 1500 రూపాయల ఆదాయం లభిస్తోంది. ఇచ్చట చక్కని ఆరోగ్యంఇచ్చే

1968లో సోదరి లలితాదేవి మరణించింది. ఈమె పేరున 1981లో నిర్మించిన ధ్యానమందిరం శ్రీ స్వరూపానంద స్వామిచే ప్రారంభించబడింది. చిరకాల ఆశ్రమ భక్తులు, శ్రేయోభిలాషులైన శ్రీగాది రామయ్యగారు ఎన్నోవిధాలుగా ఆర్థిక సహాయం చేశారు. ఆశ్రమ శాశ్వత నిధికోసం 10,000 రూపాయలు ఇచ్చారు. దానిని డిపాజిట్‌చేసి, వచ్చే వడ్డీని స్వామి జన్మదినానికి వినియోగించాలని కోరారు. 1978లో ఊటీవచ్చిన బొంబాయిలోప్రసిద్ధ వర్తకులు శ్రీ లోక్‌మల్ చెల్లారాంగారు ఆశ్రమం చూడకుండానే ప్రశస్తి విని, విరాళం పంపారు. వీరు పంపిన ఆర్థిక సహాయంతో అతిథి భవనం నిర్మించారు. స్వామీజీకి వ్యాను సదుపాయం కూడా వారే చూసారు.

1977లో అతిథుల ఉపయోగార్థం, భక్తుల విరాళాలతో 4 గదులు కొత్తగా నిర్మించారు. మొత్తం భూమిలో ఇప్పుడున్న 3 ఎకరాల టీ తోటకు అదనంగా ఇంకొక ఎకరం టీ తోట సాగుకు అనుకూలంగా మార్చబడింది. వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా చేపట్టారు.

ఇక్కడి గురుకులంలో తేయాకు తోటలలో పనిచేసే కార్మికుల పిల్లలు చదువుకకొంటున్నారు. కిషన్ చంద్ చెల్లారాంగారు ట్రస్ట్ ద్వారా పంపిన విరాళాలతో 21 గదులు కట్టారు. విద్యార్థులకు కంప్యూటర్ సెక్షన్ పెట్టారు. ఈ గురుకులానికై 'విశ్వశాంతి విద్యాలయం' అని పేరు పెట్టారు. కళాశాల కూడా నిర్వహించాలని కోరారు. శ్రీ చెల్లా రామ్ గారు చదివేది పేద పిల్లలు కావున నామినల్‌గా జీతం కట్టించుకొంటున్నారు. పూజ్యశ్రీ శారదా ప్రియనంద స్వామివారు, వారి భక్తబృందం 60 మంది ఆశ్రమానికి ది. 1-5-96న విచ్చేసారు. సత్సంగంలో పాల్గొన్నారు.

శాశ్వత పోషకులు వితరణశీలియైన శ్రీ యల్.కె. చెల్లారాంజీ 1992లో హాంకాంగ్‌లో వుండగా పంపిన విరాళంతో 4 గదులు నిర్మించారు. మాతాజీ 3 నెలలపాటు సత్సంగాలు జరిపారు. ప్రార్థనలు, ఉపన్యాసాలు జరిగాయి. ఈ శాంతి కేంద్రం జర్మనీ, అమెరికా, స్విట్జర్లాండు భక్తులకెందరికో ఉపయోగపడుతోంది.

ది. 15-6-2000 సంవత్సరంలో విశ్వశాంతి విద్యాలయానికి అదనంగా నిర్మించిన 3 తరగతి గదులను పూజ్య జ్ఞానేశ్వరి మాత ప్రారంభించారు. దీనివల్ల 8, 9, 10 తరగతుల నిర్వహణకు అవకాశం కలిగింది. దీనికి శ్రీ డి.యస్.

కాకినాడ ఇంగ్లీషులో కోకనాడ, కోకనదం అని కూడా అనడం లేకపోలేదు. కోస్తా తీరప్రాంతంలోని ఓడరేవుల్లో కాకినాడ ఒక ఓడరేవుగల పట్టణం. విశ్రాంతి గైకొన్న పలువురు ఉద్యోగులు శాంతికై కాకినాడలో స్థిరనివాసం ఏర్పరచుకుంటూ వచ్చారు. అటువంటి కాకినాడలో ఆశ్రమశాఖ వుండి కార్యకలాపాలు చేపట్టింది.

**కాకినాడశాఖ :** ఎయిర్ మార్షల్ సి.వి. సూర్యనారాయణగారు కోటగిరిలో స్వామిని కలిసి ఆశ్రమ స్థాపన గురించి అడిగారు. అంతకు ముందే శ్రీ చిట్టూరి స్వామి శ్రీమతి మాణిక్యాంబ దంపతుల ఇంటిలో సత్సంగాలు జరిపారు. ప్రతీ ఉగాదికి స్వామిని అచటకు ఆహ్వానించేవారు. ది. 23-3-66న ఇక్కడ ఈ శాఖ స్థాపించారు. ఇది దినదిన ప్రవర్థమానమై వెలిగింది. శ్రీరామానంద, శ్రీతారకం, శ్రీ సనకా రామారావు, శ్రీ పైండా వెంకటనారాయణగారు ప్రథమ వార్షికోత్సవానికి వచ్చి ఉపన్యాసాలు ఇచ్చారు. ఎయిర్ మార్షల్ శ్రీ సి.వి.యస్. సూర్యనారాయణగారు ఈ శాఖకు భవన నిర్మాణాల నిమిత్తం 1400 గజాల స్థలాన్ని బహుకరించారు.

ఇచట గూడా ఓంకార మందిర నిర్మాణం జరిగింది. ఎ.సి. చంద్రమౌళి దొరగారి ప్రోత్సాహం, భక్తుల సహకారంతో ది. 1-2-1991 తేదీన ప్రారంభించబడింది. 1989లో కుట్టుమిషన్ కటింగు, ట్రైనింగ్ పొందిన టీచరుచేత ఇప్పించారు. అలాగే గాత్ర సంగీతం, భరతనాట్యం, 5వ తరగతివరకు ట్యూషన్ చెప్పడానికి ఏర్పాటు చేసారు. 1984 జూన్ నుండి ప్రార్థనాది కార్యక్రమాలు ప్రారంభించారు. శ్రీ ఓంకార స్వామివారి తైలవర్ణ చిత్రం తయారు చేయబడింది. 1992 ఆగష్టులో మహా హోమ సందర్శనం చేసారు.

**ఉప్పాడ :** కాకినాడ అనగానే ఉప్పాడ గొప్పగా వినిపిస్తుంది. చెప్పుకోదగ్గ జనాల గుంపులు, చిన్నా పెద్ద పనులు చేసే సామాన్యుల కదలికలు ఉప్పాడలో ఎపుడూ వుంటూ వుంటాయి. ఆశ్రమం వుండదగ్గ పెద్ద ప్రాంతమా ఉప్పాడ? అనేక తర్జనభర్జనలు జరిపినా ఉప్పాడలో ఆశ్రమం నెలకొల్పుట ఆ ప్రాంత ప్రజలకు ఆనందకారకంగా భాసించింది.

ఉప్పాడ సముద్ర తీర గ్రామం. మొదట ఇచట ఆశ్రమంవద్దని భావించారు. కాని భక్తుల కోరికపై మౌనాశ్రమము స్థాపించబడింది. స్వామి చిదానంద ఇచట జాలరి

వెలువరించారు. ఓంకార స్వామిచే రచింపబడిన Petals of Peace అనే ఆంగ్ల పుస్తకాన్ని ఆవిష్కరింపజేశారు. వీరి కార్యక్రమాల నిర్వహణకై ఒక మినీ బస్ ఏర్పాటు చేసారు.

శాంతి ప్రార్థన ప్రతీరోజూ చేయడం, ఆధ్యాత్మికోపన్యాసాలు, భజనలు, సత్సంగాలు జరపడం రివాజయింది. శ్రీ సుందర శర్మగారనే భక్తుడొకడు శాంతి ప్రార్థన 15 లక్షలు బైండింగ్, నోట్సులపై ముద్రించారు.

ఆంధ్ర రాష్ట్రంలో ఓంకార చిహ్నాన్ని స్థాపించుట ఇదే ప్రథమం. శాంతి సత్సంగ మండలి వారి ఓంకార ధ్యానమందిరంలో ది.1-3-96వ తేదీన శ్రీ చిదానంద స్వామి ఆకర్షణీయమైన, చక్కని ఓంకార చిహ్నాన్ని స్థాపించారు. సుముహూర్తంలోనే సర్వమత సమ్మతమైన, లోక శాంతి ప్రార్థన ఫలకం శ్రీ జ్ఞానేశ్వరీమాత ఆవిష్కరించారు.

# విదేశీ యాత్ర - సంస్థల స్థాపన

ఒకేచోట వుంటే ప్రపంచం తెలియదు. ప్రయాణించి పలుప్రాంతాలు దర్శించి, అనేక విశేషాలు ఆకళించుకుని దేశాలు, ప్రాంతాలు పర్యటించినపుడే ప్రాపంచిక, సామాజిక పరిజ్ఞానం హెచ్చుతుంది.

చిన్ననాటి నుండి అమెరికాకు వెళ్ళాలనే కోరిక స్వామీజీకి బలంగా ఉండేది. 20 ఏళ్ళ వయస్సు లోపునఅమెరికా వెళదామని బయలుదేరారు. కాని ఎర్లిన్ ద్వీపంలో రసీదు, డ్రాఫ్టు పోగొట్టుటవలన చిక్కుపడి ఉండిపోయారు. ఇమిగ్రేషన్ లేకపోవడంవలన లండన్ వెళ్ళారు. అవిధంగా మొదటి ప్రయత్నం ఫలించక ఇండియాకు తిరిగి వచ్చారు. శ్రీ గిరిగారి పరిచయం కలిగింది. ఆయన అపుడు బారిష్టరు చదువుతున్నారు. అమెరికాలోని రోసీకూషియన్స్ మత సంస్థవారు అమెరికా రమ్మని ఖర్చులు భరిస్తామని చెప్పారు. వారి సంస్థకు స్వామీజీని హోలీ ఫాదర్‌గా గుర్తించారు. వారి శాఖలు అక్కడ చాలా ఉన్నాయి. అ శాఖలన్నిటికి స్వామిని పరిచయంచేసారు. లేఖలు పంపారు. అదే పరిస్థితిలో దుల్ఫ్ ఎంట్రికన్‌వారి సతి మరియా అవేవీ ఒప్పుకోవద్దని, ఫిలడెల్ఫియారమ్మని కోరారు. వీసా కాగితాలు, ఖర్చు అన్నీవారే భరించారు. ఆత్మారామ్‌గారిని కూడా తనతో తీసుకువెళ్ళడానికి ఏర్పాట్లు చేసారు. కలకత్తా వెళ్ళి హుగ్లీ నదిపై ప్రయాణించి సముద్రంపై 40 రోజులు ప్రయాణించారు. న్యూయార్క్ చేరారు. ఎంట్రికన్ స్వాగతం చెప్పి ఇంటికి తీసుకువెళ్ళారు. మరియాగారు పూజా గృహం నుండి వచ్చి స్వామీజీని తల్లి, బిడ్డను దగ్గరకు తీసుకున్నట్లు తీసుకున్నారు. ఆమెకు ధ్యానములో "నీ బిడ్డ భారతదేశంలో ఉన్నాడు. దగ్గరకు తీసుకో" అనే ప్రేరణ వచ్చింది. తన స్వంత బిడ్డలా స్వామీజీని భావించిందామె. ఈ దంపతులు సర్వమత సహనం కలిగినవారు. 1923లో మరియా ఆశ్రమం స్థాపించారు. పోలెన్ పీటర్ సనీ, ఫ్రైడా క్లార్స్, గైల్సుసతీ, డోరిన్ మొదలైనవారందరూ అందులో సభ్యులుగా ఉన్నారు. స్వామీజీ నిరంతర ధ్యానంలో ఉండేవారు. సంవత్సరంపాటు అక్కడే ఉన్నారు. ఆత్మారాంను స్కూల్లో చేర్చారు. మాతృదేశంవారు వారిని రమ్మనమని పదేపదే వ్రాయడంవల్ల ఇండియాకు వచ్చారు. రత్నమ్మగారు, కమలాదేవి స్వామీజీని కన్నతల్లిలా చూచేవారు.

# ఆశ్రమ కార్యవర్గం

ఏదైనా ఒక కార్యక్రమం చేపట్టినపుడు వనరులుంటే సరిపోదు. నరులు అవసరం. ఒక నరులు సరిపోదు ఆసక్తి, దీక్షత వున్న కార్యకర్తలు అవసరం. కార్యకర్తలలో పట్టుదలను, సేవాభావాన్ని ఉజ్జీవింపచేయడం స్వామీజీకి చేయి తిరిగిన విద్య.


ప్రపంచ శాంతి నెలకొల్పాలని ఆశించిన స్వామీజీకి ఎందరో కుడి భుజంగా ఉండి అనుకూలురై ఆత్మ విశ్వాసాన్ని, అంగ బలాన్ని అందించారు. వారి ఆశయ సాధనకు మార్గం ఏర్పరిచారు. వారికి తోడు, నీడై నిలిచారు.

1917లో స్వామీజీ ఆశ్రమం స్థాపించినప్పటి నుండి స్వామీజీకి సహాయసహకారాలందించిన వారెందరో ఉన్నారు. కాని మొదట్లో ఒక కమిటీ అన్నది ఏర్పడలేదు. కార్యక్రమాల నిర్వహణ, భవనాల నిర్మాణాలు, విరాళాల సేకరణ, వసతి, భోజన సదుపాయాలు ఇవన్నీ నిర్వర్తించడం మాటలతో పనికాదు. సమర్థులై, అంకితభావంతో తమ సేవలను అందించాలి. ఆశ్రమాభివృద్ధికి తమవంతు శక్తిని వినియోగించాలి. అట్టివారిని స్మరించుకోవడం మన కర్తవ్యం.


ఆశ్రమం రిజిస్ట్రేషన్ అయింది. 1953లో ఆశ్రమ నిర్వహణకు ఒక వ్యవస్థ ఏర్పడింది. 1953 నాటికి ప్రెసిడెంట్‌గా శ్రీ స్వామి ఓంకార్, వైస్ ప్రెసిడెంట్‌గా సోదరి సుశీలాదేవి, మేనేజరుగా యమ్. జగదీష్‌గార్లు ఉండేవారు.

1978లో ఒంగోలు, గుంటూరు, పోడూరు, పెనుగొండ, ఉండ్రాజవరం, వేళంగిలలో ఆశ్రమ శాఖలు ప్రారంభించారని రికార్డ్సవలన తెలుస్తోంది. 1979లో హైదరాబాద్‌లో ఆశ్రమ శాఖ పెట్టమని బరఖత్‌పురవాసి శ్రీ జి. రంగారావుగారు కోరగా కమిటీ అంగీకరించింది. అపుడే గోదావరి పుష్కరాలు వచ్చాయి. ఈ పుష్కరాలలో "స్వామి సందేశం" రికార్డ్సచేసి, పుస్తకాలు కూడా సేల్ చేయాలని ఎగ్జిబిషన్ పెట్టారు. కోటగిరి బ్రాంచి ఎ. గురుస్వామిగారు, ట్రెజరర్ శ్రీ వాసుదేవన్‌గారు కలసి నిర్వహిస్తున్నారు.


1982 జూన్ 10న స్వామీజీ మహా సమాధి పొందారు. ఆశ్రమ బాధ్యత మాత జ్ఞానేశ్వరీగారికి అప్పగించబడినది. స్వామిపేరున ఉన్న డాక్యుమెంట్స్, ఆస్తుల




సుశీలా పీస్ వేన్ వద్ద పిఠాపురం యువరాజావారితో స్వామీజీ



మళయాళ స్వామీజీతో 'ఓంకార స్వామి'



ఓంకారస్వామి తపస్సు చేసిన బోధి వృక్షం



విశ్వనాథాలయం

# స్వామీజీ నిర్యాణము

ఈ ప్రపంచంలో మానవులు కేవలం పాత్రధారులు. ఎంత గొప్పవారైనా మరణం తప్పనిది. స్వామీజీల మరణాలు మరణాలు కావు. అవి ముక్తి పథ ప్రయాణాలు. జీవన సాఫల్య ప్రయోజన మార్గాను సరణాలు పుట్టి అధ్యాత్మిక సేవ చేయాలనే భావం పుట్టి పెరిగి ఎన్నో కార్యక్రమాల ఆశ్రమాలను పెరుగచేసి కార్యసాఫల్యత చెంది తన పాత్ర పోషించాక లోకశాంతి గమ్యస్థానం కోసం తన జీవితం లక్ష్యంగా చేసుకొని పయనం సాగించిన స్వామీజీ జీవన యాత్ర గమ్యాన్ని చేరుకుంది.

1964 జనవరిలో స్వామీజీకి గుండె జబ్బు వచ్చింది. భక్తులు ఆయనను సెంట్ జోసఫ్ వారి మేరీలాండ్ నర్సింగ్ హోమ్‌లో చేర్పించారు. ఎందరెందరో చూడడానికి వచ్చేవారు. మాట్లాడరాదని డాక్టర్లు అదేశించారు. "మీరంతా సదా దైవ చింతనలో జీవించండని" కోరారు. డాక్టర్లు పరీక్షిస్తున్నప్పుడు ఓంకారం తప్ప ఇంకేమీ పలకరాదని నిశ్చయం చేసుకున్నారు స్వామీజీ.

స్వామీజీ మిత్రులు ప్రసాదరావు కుమార్తె డా॥ రమణి వచ్చి హాస్పటల్ నుండి వారిని ఇంటికి తీసుకువెళ్ళి సేవలు చేసారు. వైద్యులు నిమిత్త మాత్రులు. దైవమే రోగ నివారణ చేస్తాడు అని నమ్మారు స్వామి. దైవ ప్రార్థన చేస్తూండేవారు. కొంతవరకు అనారోగ్యం తగ్గింది. కాని చాలా నీరసంగా ఉండేవారు. అప్పటి నుండి స్వామీజీ తరచు అనారోగ్యంతో బాధపడుతుండేవారు. కార్యక్రమాలు మానలేదు. మంత్రాలయం వెళ్ళారు. అక్కడ కొండపై రాళ్ళ మార్గంలో నడిచారు. హరిద్వార్, హృషీకేశ్, బదరీ యాత్రలు చేసారు. 1982లో చాలా అనారోగ్యం చేసింది. అపుడు కోయంబత్తూరు నుండి హార్ట్ స్పెషలిస్ట్‌ను రప్పించి చూపించారు. అయన లాభం లేదని చెప్పారు. అయనను ఆసుపత్రిలో చేర్పించుదామని వేన్ వచ్చేంతవరకు చూశారు. వేన్ వచ్చాక కోయంబత్తూరు తీసుకు వెళ్దామని వెడుతుంటే స్వామీజీ అయాసపడుతూనే ఉన్నారు. ఆ స్థితిలో తోటపల్లికి తీసుకు వెళదామని నిర్ణయించి వేన్ తోటపల్లి వైపు పోనిచ్చారు. నాయుడుపేట వచ్చేటప్పటికే ఆయన తుది శ్వాస విడిచారు. నంబియార్ గారు, రమణిగారు, ఇంకా కేరళ వాసులు కొందరు బొబ్బిలి సరస్వతీదేవిగారు వచ్చారు. స్వామీజీ వేన్ రాగానే తోటపల్లిలో

# శాంతి మంత్రము

ఆకసంబున శాంతి వెలుగుగాక!

స్వర్గధామమున శాంతి ప్రతిష్ఠిత మగునుగాక!

జలమునందు శాంతి సుస్థిరంబగుగాక!

పృథ్వియందు శాంతి కీర్తింపబడునుగాక!

సకల వృక్షలతా గుల్మములయందు
శాంతినదము ప్రవహించుగాక!

సమస్త చరాచరములు శాంతితో నింపబడుగాక!

సర్వ గృహములలో శాంతి స్థాపన జరుగుగాక!

లోకాస్సమస్తా స్సుఖినోభవంతు

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

❀ ❀ ❀